

# ప్రజాజ్యోతి

నల్లగొండ-సూర్యాపేట
యాదాద్రి భువనగిరి

సోమవారం | 15 | ఏప్రిల్ | 2024 పేజీలు: 10


## పోలీసుల వాహన తనిఖీలలో
# 2.71 లక్షల నగదు పట్టివేత



కొండ మల్లేపల్లి, ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి: పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలవుతున్న నేపథ్యంలో ఆదివారం సాయంత్రం కొండ మల్లేపల్లి పట్టణంలోని హైదరాబాదు రోడ్డు లో ఎస్ఐ రామ్మూర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన తనిఖీల్లో ముగ్గురు వ్యక్తుల దగ్గర నుంచి సరైన పత్రాలు లేకుండా తరలిస్తున్న 2.71 లక్షల నగదును స్వాధీనం చేసుకొని సీజ్ చేసినట్లు ఎస్ఐ రామ్మూర్తి ఒక ప్రకటనలో తెలిపారు.

# భువనగిరి గడ్డమీద చామల గెలుపును ఆపలేరు



**కెసిఆర్ లక్షల కోట్లు దోచుకుండు**
**తెలంగాణలో బిఆర్ఎస్ కాళీ**
**కిరణ్ కుమార్ రెడ్డికి కోమటిరెడ్డిబ్రదర్స్ అండ**
**యువ నాయకుడు రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయాల్సిన బాధ్యత మన అందరిదీ**
**ఆదరించి గెలిపిస్తే ఐదు ఏళ్ళు సేవ చేస్తా చామల**

తిరుమలగిరి ఏప్రిల్ 14( ప్రజా జ్యోతి) :తిరుమలగిరి మండల కేంద్రంలో భువనగిరిపార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశాలలో భాగంగా తుంగతుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ సభా అధ్యక్షత వహించారు .ముఖ్య అతిధులుగా భువనగిరి పార్లమెంటు ఇన్చార్జి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మాజీ మంత్రివర్యులు టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి, భువనగిరి పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి చామాల కిరణ్ కుమార్ రెడ్డి, ఏ ఐ సి సి సభ్యులు సరొత్తం రెడ్డి లు హాజర య్యారు. ఈ సందర్భంగా మునుగోడు ఎమ్మెల్యే ..మిగతా 2లో




హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్
# పూర్తిగా విఫలం

**మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి**
**కాంగ్రెస్,బిజెపిలకు అభ్యర్థులు కరువై బిఆర్ఎస్ వారిని నిలబెట్టుకున్నారు**
**మిర్యాలగూడలో భారీగా ఎంపీ ఎన్నికల సన్నాహక సమావేశం**

మిర్యాలగూడ, ఏప్రిల్ 14, ( ప్రజా జ్యోతి ): ఎన్నికల హామీలను నెరవేర్చటంలో పూర్తిగా విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం లీకు, ఫేకు కథనాలతో కాలం గడుపుతుందని మాజీ మంత్రి గుంట కండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. మిర్యాలగూడ పట్టణం లోని టిఎన్ఆర్ గార్డెన్స్‌లో మాజీ ఎమ్మెల్యే భాస్కరరావు అధ్యక్షతన భారీగా ఎంపీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ..మిగతా 2లో

# నేటి యువత అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

**ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి**



హాలియా,ఏప్రిల్14(ప్రజా జ్యోతి) : నేటి యువత భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగలని నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. ఆదివారం హాలియా పట్టణంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి ఆధ్వర్యంలో 133వ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ ఘనంగా నివాళులర్పించారు.అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి జై వీర్ రెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలు అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయులు బాబా సాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు.దళితుల అభ్యున్నతి కోసం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు.ఎస్సీ ఎస్టీల సమగ్రాభివృద్ధికి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ప్రత్యేక ప్రణాళికతో అడుగులు వేస్తుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాకునూరి నారాయణ గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి,పట్టణ పార్టీ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్,మున్సిపల్ వైస్ చైర్మన్ పిల్లి ఆంజనేయులు, మాజీ సర్పంచ్ జూపల్లి శ్రీనివాస్,పొదిల కృష్ణ,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నకిరేకంటి సైదులు మాదిగ,మైనార్టీ సెల్ అధ్యక్షులు మజహార్ మొయినుద్దీన్,రిక్కల సుధాకర్ రెడ్డి,కౌన్సిలర్లు తక్కెళ్ళపల్లి సైదులు,దేపావత్ ప్రసాద్ నాయక్,చేరుపల్లి ముత్యాలు,చల్ల మట్టారెడ్డి,కట్టెబోయిన అనిల్ కుమార్,ఎస్టీ సెల్ అధ్యక్షుడు పాండు నాయక్,నెర్నేట వెంకటరెడ్డి,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు రంజిత్ కుమార్, గార్లపాటి శేఖర్,ఆనంద్,కృష్ణా నాయక్,బూడిద విజయ్,వర్కాల శ్రీనివాస్ రెడ్డి,నామిని సుధాకర్, కూన్ రెడ్డి కృష్ణారెడ్డి,గుర్రం అమరేందర్ రెడ్డి,పేర్ల బాలు, అనుముల అంజి,వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి గడ్డమీద చామల గెలుపును ఆపలేరు

మొదటి పేజీ తరువాయి...

భువనగిరి పార్లమెంటు ఎన్నికల ఇన్చార్జి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ

మనందరి ఆశా కిరణం యువకుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి అని, మన స్థానికుడు పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడ్డ వ్యక్తి అని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అదేవిధంగా అసెంబ్లీ ఎలక్షన్ల ముందు కెసిఆర్ ను గద్దె దింపుతామని చెప్పిన విధంగానే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు సహకారంతో గద్దె దించినామన్నారు. ప్రాజెక్టుల పేరుతో కేసీఆర్ లక్షల కోట్లు దోచుకుతిని రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందన్నారు. తెలంగాణలో బిఆర్ఎస్ దుకాణం బంద్ అయిందని, బిజెపి పార్టీ ఇక లేవదని అన్నారు. ప్రధానమంత్రి మోడీ వచ్చిన చామల గెలుపును ఆపలేరని గెలుపు తథ్యం అన్నారు. అదేవిధంగా ఖబర్దార్ జగదీశ్ రెడ్డి నీకు నీ బాస్ కేసీఆర్ కు అడ్రస్ లేకుండా చేస్తామన్నారు. పది సంవత్సరాలు తెలంగాణ పేరు చెప్పి కెసిఆర్ నువ్వు దోచుకున్న లక్షల కోట్లు కక్కిస్తాం జగదీష్ రెడ్డి అన్నారు.కిరాయి ఇంట్లో డొక్కు స్కూటర్ పైన తిరిగే నీకు వేల కోట్లు ఎలా వచ్చాయో చెప్పాలన్నారు.ఉద్యమ కాలంలో సెంటిమెంట్ను రెచ్చగొట్టి మీరు విద్యార్థుల ప్రాణాలను బలి తీసుకున్నారన్నారు.

కిరాయి ఇంట్లో ఉన్న జగదీష్ రెడ్డి నాగారం లో పెద్ద కోట ఎలా కట్టిండని శంషాబాద్ లో 100 ఎకరాల తో ఫామ్ హౌస్ ఎలా కట్టిండని,దామోదర్ రెడ్డి కి ఎదురు నిలిచే ధైర్యం లేదు జగదీష్ రెడ్డికి అన్నారు.

బిఆర్ఎస్ పార్టీకి పోటీ చేయడానికి అభ్యర్థులు లేరని, అన్నారు అదేవిధంగా కవిత తీహార్ జైల్లో బతుకమ్మ ఆడుతుందని నేను ఎప్పుడో చెప్పానన్నారు.మేము తలుచుకుంటే బీఆర్ఎస్ పార్టీ మొత్తం ఖాళీ అవుతుందన్నారు.మరో 20 ఏళ్ళు కాంగ్రెస్ పార్టీ అధికారం లో ఉంటుందన్నారు. మాకు పోటీ నల్లగొండ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి తోనే అన్నారు. అదేవిధంగా సూర్యాపేట, తుంగతుర్తి ఏరియాలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కోసం జీవితాన్ని అంకితం చేసిన గొప్ప వ్యక్తి దామోదర్ రెడ్డి అన్నారు. చామల కుమార్ రెడ్డి ఒక్కడు కాదు ఆయన వెనక దామోదర్ రెడ్డి కోమటిరెడ్డి బ్రదర్స్ తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలందరు ఉన్నారన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్న ఏ కులస్తుడైన మతస్థుడైన మాకు ఒక్కటేనన్నారు . 2018 లో మా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను 12 మందిని తీసుకొని తెలంగాణలో ప్రతిపక్షం లేకుండా చేసిండు కేసీఆర్ అన్నారు ఇష్టం వచ్చినట్టు పరిపాలన కొనసాగించి బంగారు తెలంగాణను అప్పుల పాలు చేసి చిప్ప చేతికి ఇచ్చిండు కేసీఆర్ అని అన్నారు.10 ఏళ్లలో నీకు 1000 కోట్లు ఎలా వచ్చాయి జగదీశ్వర్ రెడ్డి అని ప్రశ్నిస్తూ అన్ని లెక్కలు బయటకి తీస్తామన్నారు. ఈ కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ. అని మరో 20 ఏళ్లపాటు కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలనలోనే ఉంటుందని, తుంగతుర్తిలో లక్ష ఓట్ల మెజారిటీ కిరణ్ కుమార్ రెడ్డికి ఇవ్వాలన్నారు. అదేవిధంగా మే13వ తారీకు వరకు కష్టపడి ప్రతి కార్యకర్త ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీలను ప్రచారం చేసి విస్తృత స్థాయిలో తెలియపరచి



భారీ మెజారిటీ తో కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలన్నారు.

ఈనెల 21న పెద్ద ఎత్తున భువనగిరి లో కిరణ్ కుమార్ రెడ్డి గారు నామినేషన్ వేస్తున్న సందర్భంగా ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి వస్తున్నారని కావున తుంగతుర్తి ప్రాంతం నుండి50 వేల మంది తరలి రావాలి అని ర్యాలీ చూసి భాజపా, బి ఆర్ ఎస్ పార్టీలకు మైండ్ బ్లాక్ కావాలన్నారు.

మాజీ మంత్రివర్యులు టి పి సి సి సీనియర్ ఉపాధ్యక్షులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి మాట్లాడుతూభువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కిరణ్ కుమార్ రెడ్డి చాల అదృష్టవంతుడని,యువ నాయకుడు రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేసే బాధ్యత మనందరిపై ఉన్నదన్నారు.

రాహూల్ గాంధీ ప్రధానమంత్రి ఐతే చామలా కిరణ్ కు సముచిత స్థానం వుండబోతుందన్నారు.పోరాటాల స్ఫూర్తి గడ్డా తుంగతుర్తి నియోజకవర్గం అని కిరణ్ గెలిచిన తరువాత ఈ ప్రాంతంలో వున్న కాంగ్రెస్ పార్టీ ని నమ్ముకున్న నాయకులని గుర్తుకి వుంచుకోవాలన్నారు నేను ప్రతిపక్ష నాయకునిగా ఈ ప్రాంతంలో వున్నాను అంటే కార్యకర్తలే నాధైర్యం అన్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన మెజారిటీ కంటే రెట్టింపు మెజారిటీ ఇచ్చి పార్లమెంట్ తో కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించబోతున్నాంఅన్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ చాలా బలమైనదని గెలిచిన తర్వాత కాంగ్రెస్ కార్యకర్తలు అబీష్టం మేరకు పని చేయవలసిన అవసరం ఉందని కోరుతున్నానన్నారు.

భువనగిరి పార్లమెంటు అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ఆదరించి గెలిపిస్తే 5 ఏళ్లు సేవ చేస్తానని కార్యకర్తలు, నాయకులు, మహిళా నాయకులు కష్టపడి గెలుపు దిశగా కృషి చెయ్యాలన్నారు.ఈ ప్రాంత వాసిగా శాలి గౌరారం లో జన్మించానన్నారు. మతోన్మాద శక్తులు మళ్ళీ అధికారం లోకి వస్తె మనం ఇబ్బంది పడాల్సి వస్తుందని, ఏమాత్రం నిర్లక్ష్యం చెయ్యకుండా 30 రోజులు కార్యకర్తలు శ్రమిస్తే అప్పుడు అధికారంలో లేకున్నా 11 నియోజకవర్గాల నుంచి గెలిచిన ఎమ్మెల్యేలకు ఎంత మెజార్టీ వచ్చిందో ఆ మెజార్టీ కంటే ఇప్పుడు ఎక్కువ రావాలి అన్నారు.ఈ కార్యక్రమంలో టి పి సి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాల లక్ష్మి, సూర్యాపేట డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, డి సి సి ఉపాధ్యక్షులు యోగానంద చార్యులు, గుడిపాటి నరసయ్య,తిరుమలగిరి మున్సిపాలిటీ చైర్మన్ శ్రీమతి శాగంటి అనసూర్య రాములు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండలాల అధ్యక్షులు, మహిళా అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

---



## ప్రజాసేవలో ముందున్నడం అభినందనీయం

**మునుగోడు శాసనసభ్యులు రాజగోపాల్ రెడ్డి.**

నాగారం ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి. స్వచ్ఛంద సంస్థలు ప్రజాసేవలో ప్రతి ఒక్కరూ ముందుండాలని మునుగోడు శాసనసభ్యులు రాజగోపాల్ రెడ్డి అని అన్నారు. ఆదివారం నాగారం మండలం పనిగిరి గ్రామానికి చెందిన అమ్మ నాన్న ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఆలకుంట్ల బాలకృష్ణ ఆధ్వర్యంలో పనిగిరి స్టేజి వద్ద 365 జాతీయ రహదారి ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని మాజీ మంత్రివర్యులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి, సర్వోత్తమ్ రెడ్డి ,తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు, భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి శ్యామల కిరణ్ కుమార్ రెడ్డితో కలిసి ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ మండుటెండల్లో ప్రయాణించే ప్రయాణికులకు చలివేంద్రం దాహార్తిని తీర్చుతుందని అని అన్నారు. యువకులు ప్రజా సేవలు భాగస్వాములు కావాలని తద్వారా గుర్తింపు పొందవచ్చు అని అన్నారు ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న, ఆకుల బుచ్చిబాబు, తోడుసు లింగయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు కసిరెడ్డి రామ్ రెడ్డి, నాతి విరమలు గౌడ్ ,బత్తుల కరుణాకర్, పులిగిల్ల వీరమల్లు, సోమయ్య, లక్ష్మీకాంత్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

---

## జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



నడిగూడెం,ఏప్రిల్,14, ప్రజా జ్యోతి: మండలంలోని రామాపురం గ్రామం లో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ..అంబేద్కర్ ప్రపంచ మేధావని ఆయనను ఆదర్శంగా తీసుకొని ఆయన ఆశయాలను అమలు చేయటమే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళులు అన్నారు.అంబేద్కర్ అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగే విధంగా రాజ్యాంగంలో హక్కులు కల్పించారన్నారు.ఈ కార్యక్రమం లో గ్రామ మాజీ సర్పంచ్, ఉప సర్పంచ్, వివిధ పార్టీల నాయకులు,యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతిలో పాల్గొన్న బిజెపి నేతలు



సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 14, (ప్రజాజ్యోతి) : అంబేద్కర్ 133వ జయంతి ఉత్సవాలు సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బిజెపి నేతలు స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మండల కేంద్రంలో నూతన ఎన్నికల కార్యాలయాన్ని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వీరారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు బచ్చల గొని దేవేందర్ యాదవులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అంబేద్కర్ ఆశయాలను సాధించే దిశగా పరిపాలన సాగిస్తున్నదని తెలిపారు. మరోసారి కేంద్రంలో మోడీ ప్రభుత్వం రాబోతున్నదని భువనగిరి లోను బూర నర్సయ్య గౌడ్ ను గెలిపించాలని కోరారు. అలాగే ఈనెల 17వ తారీకు వరకు ఇంటింటికి బిజెపి కార్యక్రమం బూతు కమిటీల ఆధ్వర్యంలో చేపడుతున్నట్లు తెలిపారు. మండల బిజెపి అధ్యక్షుడు సుర్వీరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాయకులు జక్కలి రాజు యాదవ్ ,భాస్కర్ నరసింహ గౌడ్, వంగరి రఘు, సురపల్లి శివాజీ, దాసోజు వెంకటాచారి, నందగిరి జగత్ కుమార్, జక్కర్తి బిక్షం, బండమీది కిరణ్, కుర్ర శంకర్, కుకుడాల మహేందర్ రెడ్డి, ఆరుట్ల వెంకటేష్, గొల్లూరి యాదగిరి, సుధాకర్ రెడ్డి, సంగిశెట్టి లక్ష్మీనారాయణ, భూసా శ్రీను ,సూరపల్లి జవహర్ ,ఉప్మాగుల గిరిబాబు, వెలిజాల శ్రీను, రాపర్తి ప్రదీప్, గుండు రాజు, కట్కూరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

---

## హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ పూర్తిగా విఫలం

మొదటి పేజీ తరువాయి...

కంచర్ల కృష్ణారెడ్డితో పాటు ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్ రెడ్డి, రమావత్ రవీందర్ నాయక్ హాజరు కాగా, టిఆర్ఎస్ శ్రేణులు భారీగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలు బయటకు రాకుండా ఫోన్ ట్యాపింగ్ పేరుతో కెసిఆర్ ప్రభుత్వాన్ని బదనాం చేస్తుందన్నారు.ఎప్పటికైనా తెలంగాణ హక్కుల కోసం గొంతు ఎత్తి కొట్లాడే కేసిఆర్ ను టచ్ చేయడం ఎవరి తరం కాదన్నారు.కాంగ్రెస్ పార్టీకి ఓటేసిన పాపానికి పల్లె పట్నం తేడా లేకుండా ట్యాంకుల తో నీటిని తెచ్చుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. రాష్ట్రమంతా కరువుతో రైతులు అల్లాడిపోతున్నారని గత వందరోజుల కాంగ్రెస్ పాలనలో రెండు వందల మంది రైతులు చనిపోయారని ఆయన గుర్తు చేశారు. రైతులు పండించిన ధాన్యానికి కనీస ధర కూడా ఇప్పించ్చే సోయిలో ప్రభుత్వం లేదన్నారు.మంత్రులు మాత్రం కేసుల పేరిట రైస్ మిల్లర్లను బెదిరించి అందినకాడికి దండుకుంటున్నారని ఆరోపించారు. కొత్త ప్రభుత్వం అని కొంత సమయం ఇచ్చి చూశాం అని, ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే హామీల అమలు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం వెంటపడతా మన్నారు.కాంగ్రెస్ ,బిజెపి పార్టీలకు అభ్యర్థులు కరువై తమ పార్టీ నుండి వెళ్లిన వాళ్ళే దిక్కయ్యారని ఎద్దేవా చేశారు.ఒక్క నాయకుడు పోతే వంద మంది నాయకులను తయారుచేసే శక్తి కేసిఆర్ కు ఉందన్నారు.ప్రజలను మోసం చేయడంలో కాంగ్రెస్,బిజెపి లు రెండు ఒకటేనని వాటి వల్ల ప్రజలకు ఎటువంటి ఉపయోగం లేదన్నారు.రాబోయే ఎన్నికల్లో ఆ రెండు పార్టీలకు తగిన బుద్ధి చెప్పి తెలంగాణ హక్కుల కోసమే కొట్లాడే బిఆర్ఎస్ ను ఆదరించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.కార్యక్రమానికి ముందుగా అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, డిసిఎంఎస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు మోసిన్ అలీ, ఎంపీపీ లు నూకల సరళ హనుమంత్ రెడ్డి, ధనావత్ బాలాజీ, ఆంగోత్ హాథిరాం నాయక్, కుర్ర సేవ్య, నాగార్జున చారి, కుందూరు వీర కోటిరెడ్డి, చిట్టిబాబు నాయక్, మట్టపల్లి సైదయ్య యాదవ్, నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, పాలుట్ల బాబయ్య, పెద్ది శ్రీనివాస్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు పెండ్యాల పద్మ, రమ, తదితరులు పాల్గొన్నారు.



# చనిపోయిన వాళ్ళని వదలని వడ్డీ వ్యాపారులు

**అధిక వడ్డీలు.... ఆపై దౌర్జన్యాలు**
**అనాధగా మిగిలిన పిల్లలను అగాథంలో నేడుతున్న వైనం**
**మనోవేదనకు గురవుతున్న రుణ గ్రహీతల కుటుంబాలు**
**చర్యలు తీసుకోవాలని రెవెన్యూ, పోలీసు అధికారులకు వేడుకోలు**







తుంగతుర్తి ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి): అదుపులేని వడ్డీ వ్యాపారులు పేదల నడ్డి విరుస్తున్నారు. ప్రైవేటు వడ్డీ వ్యాపారుల చేతికి చిక్కిన పేదలు, సామాన్యులు, ఉద్యోగులు మోపెడు వడ్డీలు చెల్లించలేక విలవిలలాడుతున్నారు. గ్రామాల్లో అడిగేవారు లేకపోవడంతో ఇష్టారాజ్యంగా రూ.3నుంచి 12ల వరకు వడ్డీలాగుతూ పేదలను పీల్చుకు తింటున్నారు. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని అన్నారం గ్రామానికి చెందిన చెడుపాక నాగరాజు మద్దిరాల మండలం గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన గడ్డం కృష్ణ తండ్రి ఎల్లయ్య వద్ద తన అవసర నిమిత్తం కొంత నగదును అధిక వడ్డీకి తీసుకున్నాడు. తదనంతరం ఆయన అనారోగ్యంతో మరణించగా అతని భార్య ముగ్గురు పిల్లలను వదిలి ఎక్కడికో వెళ్లిపోవడంతో పిల్లలు అనాధలుగా మిగిలిపోగ వాళ్ల మేనత్త పిల్లలను చేరదీసి వారి బాగోగులను చూసుకుంటూ ఆదివారం తన తమ్ముడు నాగరాజు సంవత్సరికం సందర్భంగా అతని కుటుంబ సభ్యులు కార్యక్రమాన్ని నిర్వహిస్తుండగా మా వద్ద అప్పుగా తీసుకున్న డబ్బులు చెల్లించకుండా కార్యక్రమం చేయకూడదని స్థానిక ఎంపిటిసి వంటల కృష్ణ అండదండలతో అతనితో కలిసి నాగరాజు ఇంటి వద్దకు చేరుకొని అక్కడ వేసిన టెంట్లను తీసివేసి నాన రభస చేసి వారిపై భౌతిక దాడులకు తెగబడడమే కాకుండా రాయలేని విధంగా అసభ్య పదజాలంతో దూషించినట్లు నాగరాజు బంధువులు వాపోయారు. ఏది ఏమైనా ఇలాంటి అధిక వడ్డీ వడ్డీలకు విచ్చి శవాలపై వేసే పేలాలను వేరుకునే రాబందు వ్యాపారుల నడ్డి విరిచి సామాన్యులను కాపాడాలని పోలీసులను ప్రజలు వేడుకుంటున్నారు.

## రాజ్యాంగాన్ని రక్షించాలంటే బిజెపిని ఓడించాలి

**అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు తీగల సాగర్**

ఆలేరు, ఏప్రిల్ 14, (ప్రజాజ్యోతి): బిజెపి అనుసరిస్తున్న విధానాలతో రాజ్యాంగానికి 3 ఏర్పడిందని దాన్ని రక్షించుకోవాలంటే వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి పార్టీని ఓడించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు తీగల సాగర్ పిలుపునిచ్చారు. అంబేద్కర్ 133వ జయంతి పురస్కరించుకొని ఆదివారం ఆలేరు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో అనేక జాతులు విభిన్న వర్గాలు ఉన్నా గడిచిన 70 సంవత్సరాల కాలంలో భారత రాజ్యాంగం దేశం అంతటికి ఐక్యంగా నిలిపిందని స్వాతంత్రం తరువాత వచ్చిన అనేక సవాలను మన రాజ్యాంగం పరిష్కారం చూపి దేశాన్ని అగ్ర బాగానే నిలిపిందని అన్నారు. 10 సంవత్సరాల క్రితం అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం రాజ్యాంగంలో మూల సూత్రాలను ధ్వంసం చేయాలని చూస్తుందని, మూడోసారి 4 పార్లమెంటు సీటు వస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తామని సిగ్గులేకుండా కొందరు మాట్లాడుతున్నారని అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యంగా నిలిచిన భారతదేశ భవిష్యత్తు రానున్న పార్లమెంటు ఎన్నికల్లో దేశ ప్రజల చేతిలో ఉందని రాజ్యాంగ పరిరక్షణ కోసం ఉద్యమించడమే కాకుండా రానున్న పార్లమెంటు ఎన్నికలలో ఎస్సి, ఎస్టి, బీసీ, మైనార్టీల ఓటు ద్వారా బిజెపి మనువాద సిద్ధాంతాలకు బుద్ధి చెప్పిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చూపించిన మార్గంలో భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉందని, రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బిజెపికి ఓటమి తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు బండారు రవి, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఈశ్వర్ రావు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బొప్పాని పద్మ, రైతు సంఘం రాష్ట్ర నాయకుడు కిషోర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మంగ నరసింహులు, మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, జిల్లా నాయకులు ఎంఏ ఇక్బాల్, బోలగాని జయరాములు, మండల కార్యదర్శి ధూపాటి వెంకటేష్, బబ్బులు పోశెట్టి, మద్దేపురం రాజు, పోతరాజు జహంగీర్, వేముల బిక్షం, మేకల భాస్కర్ రెడ్డి, బబ్బురి శ్రీనివాస్, బొమ్మ కంటి లక్ష్మీనారాయణ, చిన్న రాజేష్ తదితరులు ఉన్నారు.




## అంబేద్కర్ ఆశయాల సాధన ఆయనకిచ్చే ఘన నివాళులు

**అంబేద్కర్ ఆశయాల సాధన ఆయనకి ఇచ్చే ఘన నివాళ్ళని ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ అన్నారు.**




కోదాడ టౌన్ ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి): ఆదివారం కోదాడ పట్టణంలో మహాజన సోషలిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని కూరగాయల మార్కెట్ చౌరస్తా లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133 వ ఎంఆర్పిఎస్ జిల్లా అధికార ప్రతినిధి ఏపూర్ రాజు మాదిగ ఆధ్వర్యంలో జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎం ఈ ఎఫ్ రాష్ట్ర నాయకులు ఏపూరి పర్వతాలు ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు కర్ల కాంతారావు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి సత్యరాజు మాదిగ, మండల ఉపాధ్యక్షులు కుడుముల శ్రీనివాస్ మాదిగ, మండల నాయకులు బచ్చలకురి వెంకన్న మాదిగ, పట్టణ అధ్యక్షులు వల్లపట్ల వంశీ మాదిగ, నాయకులు ఎస్.కె జాన్డీపాష, ఎంఆర్పిఎస్ పట్టణ కార్యదర్శి గజ్జి గోపి మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు పగిడిపల్లి ప్రేమ్ కుమార్ మాదిగ ,రాయల వెంకన్న, పాముల శ్రావణ్, బత్తుల వెంకటేష్, ఇరుగు రాములు, ఏపూరి పుల్లయ్య, గంధం రాము, పంది ఈశ్వర్ ,ఉపెల్లి ఠాగూర్ ,ఏపూరి అఖిల్, ఎస్కే జమాల్, ఉపేందర్, దొండపాటి హర్ష, కందుల రాఖీలు తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ కు ఘనంగా నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు పద్మ

**అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న నీలం పద్మ వెంకటస్వామి**




ఆలేరు, మార్చి 14, (ప్రజాజ్యోతి): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి పురస్కరించుకొని ఆదివారం ఆలేరు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ మహిళా జిల్లా మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ వెంకటస్వామి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ గల్లి నుంచి ఢిల్లీ దాకా పాలన జరిగిన విధంగా ప్రపంచ దేశాలు మన రాజ్యాంగ గురించి చర్చించుకునే విధంగా రూపొందించి ఎంత పేరు ప్రఖ్యాతలు సంపాదించాడని అన్నారు. రాజ్యాంగంలో బడుగు బలహీన వర్గాలకు ఈరోజు ప్రజాప్రతినిధులు అయ్యే అవకాశం అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే సాధ్యమైందని కొనియాడారు. మహిళలకు రిజర్వేషన్ బిల్లు కోసం పోరాడిన వ్యక్తి అంబేద్కర్ అని మహిళలకు రిజర్వేషన్ బిల్లు కోసం పోరాడిన వ్యక్తి, మహిళలకు పెద్దపీట వేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నిజంగా చిరస్మరణీయుడని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వెంకట్ రాజు, గ్యాదపాక దీప, శికిలం శ్రీను, తుంగ కుమార్, ఎగ్గిడి శ్రీశైలం, చింతల సాయిబాబా, మద్దెల తిరుపతి, బొమ్మెళ్ళ మల్లేశం, లక్ష్మయ్య, చింతల రమేష, బచ్చలి రాజు, అరవింద్, బండి రవి తదితరులున్నారు.

ప్రపంచ%శీ% గర్వించదగ్గ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్.

నడిగూడెం, ఏప్రిల్ 14, ప్రజా జ్యోతి: ప్రపంచ మేధావి భారత రాజ్యా%శీ%గ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశా



జ్యోతి డా "బాబా సాహెబ్ అంబేద్కర్ జన్మదిన వేడుకలు ఎస్ సి కాలని అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ బాబు జగజీవన్ రావ్ విగ్రహాల వద్ద పూల మాల వేసి జయంతి ఉత్సవాలు ఘన%శీ%గా నిర్వహించారు. దేశంలో యువత అందరు అంబేద్కర్ ఆశయాలు అడుగు జాడలో నడవాలని ఆయన చేసిన ఉద్యమాలు,బలహీన వర్గాల గురించి చేసిన మేలులు గ్రామాలలో యువకులకు తెలియ చేయాలని అన్నారు.ఈరోజు మనం ఇంత స్వేచ్ఛ గా ఉన్న చదువు లు చదివి ఉద్యోగా లు చేయగలుగుతున్నా%శీ% ఉండగలుగుతున్నా%శీ% అంటే ఆయన వలనే నని తెలియ చేశారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు సాది%శీ%ఛడానికి గ్రామం లో యువకులు అంత కృషి చేస్తామని అన్నారు..ఈ కార్యక్రమం లో,యూత్ సభ్యులు ,జి విజయ్ డి దినేష్ ఆకాష్ సతీష్ సందీప్ నవీన్ నికి నమ్రుత్ రాహుల్ వంశీ రాజా నవీన్ వినోద్ శ్రీధర్ విజయ్ సన్నీ దేవా పండు విజయ రికీ బన్నీ లక్ష్మణ్ ఫ్రూటీ వంశీ, మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ 133వ జయంతి



కొండమల్లేపల్లి ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకొని ఆదివారం కొండమల్లేపల్లి పట్టణంలోని చౌరస్తాలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి, జడ్పిటిసి సలహాదారులు యుగేందర్ రెడ్డి, అందు గుల ముత్యాలు, నాయిని ప్రభాకర్ రెడ్డి, పెద్దిశెట్టి సుధాకర్ ,కోట్ల జగదీష్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మంగ్య నాయక్ ,శంకర్ గౌడ్, అందుగుల లింగయ్య, బక్కులు, నీలం శ్రీను , వరికుప్పల శీను, మాడుగుల యాదగిరి, శోభన్, మురళి ,జయశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## దీన శరణ్య సేవా సంస్థ ఆధ్వర్యంలో ఎంఏఎజాజ్‌కు సన్మానం

**ఎజాజ్‌ను సన్మానిస్తున్న హైకోర్టు జడ్జి కాసాగల్ల రాంనర్సయ్య**

ఆలేరు, ఏప్రిల్ 14, (ప్రజాజ్యోతి): రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి పురస్కరించుకొని ఆదివారం ఆలేరు పట్టణంనకు చెందిన స్వచ్ఛంద సేవా సంస్థ దీన శరణ్య సేవా సంస్థ ఆధ్వర్యంలో మైనార్టీ సీనియర్ నాయకుడు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎంఏ ఎజాజ్ ను హైకోర్టు జడ్జి కసగల్ల రామ నరసయ్య, మాజీ ఏసిపి యాదన్న లు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సేవా సంస్థ కన్వీనర్ చింతల సాయిబాబా, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, సంఘ సేవకుడు డాక్టర్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా పూలే, అంబేద్కర్ జయంతి ఉత్సవం



కొండమల్లేపల్లి ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి: భారత రాజ్యాంగ నిర్మాత , బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి సంద ర్భంగా ఆదివారం ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ మరియు వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కొండమల్లేపల్లి మండల కేంద్రంలో మహాత్మా జ్యోతి రావు పూలే, అంబేద్కర్ గారి చిత్ర పటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించరు. పూలే ,అంబేద్కర్ జయంతి ఉత్సహ ర్యాలీని నీలి జెండాలతో, డప్పు, కోలాటలతో వివిధ సంఘాల నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే, అంబేద్కర్ అణగారిన వర్గాల ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేశారాని అందరికీ సమాన హక్కులు ఉండాలని , ఓటు హక్కు ఉండాలని , మహిళల కోసం , శ్రామిక , పీడిత ప్రజల కోసం నిరంతరం పనిచేశారని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బుర్రి వెంకన్న ,మద్దిమడుగు బిక్షపతి, యేకుల సురేష్, మేడ సైదులు, ధర్మపురి శ్రీను, మనే ప్రవీణ్ ,బోయిని చంద్రమౌళి,మాతంగి సురేష్, నక్క వెంకటేశ్వర్లు,చిట్యాల గోపాల్, యేకుల అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.

## యువత అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు నడవాలి

**బండారు కవిత అమరేందర్ రెడ్డి**

నడిగూడెం ,ఏప్రిల్ 14, ప్రజా జ్యోతి: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ సాధించాలని బిజెపి రాష్ట్ర నాయకురాలు బండారు కవిత అమరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నడిగూడెం మండల పరిధిలోని పలు గ్రామాలలో అంబేద్కర్ 133వ జయంతి ఉత్సవాల సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన తర్వాత భారతదేశంలో అన్ని వర్గాలకు న్యాయం జరిగే విధంగా తన మేధోసంపత్తిని ఉపయోగించి గొప్ప రాజ్యాంగాన్ని రచించి అన్ని రంగాలలో న్యాయం జరిగే విధంగా కృషి చేసిన మహనీయుడు అంబేద్కర్ అని, నేటి యువత, విద్యార్థులు అంబేద్కర్ ఆశయాలను సాధించే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేసినప్పుడు మాత్రమే క్రింది స్థాయి వర్గాలన్నింటికీ న్యాయం జరుగుతుందని తెలిపారు.



# అంటరానితనంపై ఎక్కుపెట్టిన ఆయుధం

**హక్కుల కోసం గొంతెత్తిన స్వరం.. భీమ్‌రావ్ అంబేద్కర్**
**సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు**



తుంగతుర్తి ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి) అంటరానితనంపై ఎక్కుపెట్టిన ఆయుధం, దురహంకారంపై గొంతెత్తిన స్వరం,భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని ఆయన కొందరివాడు కాదు.. అందరివాడని తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డిసిఎంఎస్ డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు. ఆదివారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకొని నియోజకవర్గ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, ప్రజాసంఘాల నేతలు, యువకులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు మాట్లాడుతూ... భారత రాజ్యాంగాన్ని రచించి ప్రజలకు కావాల్సిన అవసరాలను, హక్కులను తెలిపిన గొప్ప మహా నాయకుడన్నారు. ప్రజలకు రిజర్వేషన్లు, హక్కులు కల్పించి సమాజంలో ఎలా నడుచుకోవాలో, రాజ్యాంగంలో క్లుప్తంగా రచించి ప్రజలకు అందించిన గొప్ప మహనీయుడని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యం, అంటరానితనం, కుల నిర్మూలన, మతమార్పిడి, బౌద్ధమతం, హిందూమతంలోని చిక్కుముడులు, ఆర్థిక సంస్కరణలు–దళితులు, భారతదేశ చరిత్ర, మొదలైన వాటిపై ఆయన రచనలు ఎంతో ప్రఖ్యాతి చెందాయన్నారు. అంబేద్కర్ భారతీయ సామాజిక వ్యవస్థను మార్చడం కోసం జీవితాంతం కృషి చేసిన మహనీయుడు అన్నారు. భారత రాజ్యాంగం ద్వారా ప్రజలందరికీ హక్కులు బాధ్యతలు ఇచ్చిన దూర దృష్టి కలిగిన విజ్ఞాని అని ఆయన ఆశయాలను సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన ఘన నివాళి అని గుడిపాటి సైదులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య, జిల్లా నాయకులు గుండ గాని రాములు గౌడ్, మల్లెపాక రాములు, మల్లెపాక వెంకన్న,తడకమల్ల రవికుమార్, కొండగడుపుల వెంకటేష్,గునుగంటి సంతోష్, వెంకన్న, కృష్ణ, తదితర యువజన సంఘాల నాయకులు మేధావులు పాల్గొన్నారు.

# పేదల, కార్మిక, కర్షక పక్షపాతి జహంగీర్‌ను గెలిపించాలి



సమావేశంలో మాట్లాడుతున్న తీగల సాగర్.

ఆలేరు, మార్చి 14, (ప్రజాజ్యోతి): పేదల, కార్మిక, కర్షక సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న సిపిఎం పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్ కు ఓటు వేసి గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు తీగల సాగర్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఆలేరు పట్టణంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు ఎం ఏ ఇక్బాల్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రానున్న పార్లమెంటు ఎన్నికలలో సిపిఎం పార్టీ తరపున పోటీ చేసిన ఎండి జహంగీర్ గెలుపు కోసం పార్టీ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని, పేదల కోసం నిరంతరం కష్టపడి పనిచేసే జహంగీర్ కు పార్లమెంటు ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఏ రాజకీయ పార్టీ అభ్యర్థి అయినా అవకాశవాదంతో పార్టీలు మారి కోట్లాది రూపాయల సంపదను పెంచుకోవడం కోసం, దానిని కాపాడుకోవడం కోసం డబ్బు బలంతో ఎన్నికలలో పోటీ చేస్తున్నారని, అండ్ ఓటర్లు పార్టీల అభ్యర్థుల చరిత్ర పరిశీలించినట్లయితే వారు ప్రజల కోసం పనిచేసే వారు కాదని, ప్రజలతో సంబంధం లేని వారు కోట్లు పెట్టి ఓట్లను కొనేవారు తప్ప ప్రజలకు సేవ చేసేవారు కాదని అన్నారు. గత 30 సంవత్సరాలుగా పేదల కోసం తన జీవితాన్ని పణంగా పెట్టిన ఎండి జహంగీర్ అనేక పోరాటాలు చేసిన చరిత్ర ఉందని అలాంటి చరిత్రలో మిగతా పార్టీలకు ఎవరికి లేదని అన్నారు. ఇలాంటి నాయకులకు బుద్ధి చెప్పాలంటే ప్రజల పక్షాన నిలబడి పనిచేసే సిపిఎం పార్టీ అభ్యర్థి ఎండి జహంగీర్ కు ఓటు వేసి గెలిపించాలని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర నాయకుడు బండారు రవి, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఈశ్వర్ రావు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బొప్పాని పద్మ, రైతు సంఘం రాష్ట్ర నాయకుడు కిషోర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నరసింహులు, మాటూరి బాలరాజు, కల్లూరు మల్లేశం, మోటకొండూరు, ఆలేరు మండల కార్యదర్శి ధూపాటి వెంకటేష్, మూలగాని జయరాములు, యాదగిరిగుట్ట మండల కార్యదర్శి బబ్బురి పోశెట్టి, గుండాల మండల కార్యదర్శి మద్దెపురం రాజు, తుర్కపల్లి మండల కార్యదర్శి పోతురాజు జహంగీర్, ఆత్మకూరు మండల కార్యదర్శి వేముల బిక్షం, పుట్ట పట్టణ కార్యదర్శి మేకల భాస్కర్ రెడ్డి, రాజపేట మండల కార్యదర్శి బబ్బురి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## భారతీయుల గుండెల్లో చిరస్మరణీయుడు అంబేద్కర్

**ఎం పి పి భూక్యా గోపాల్**



పాలక వీడు, ఏప్రిల్ 14( ప్రజా జ్యోతి ): న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, సామాజిక సంస్కర్తగా, రాజ్యాంగ నిర్మాతగా భారతీయుల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయే మహనీయుడు డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ అని పాలకవీడు ఎంపీపీ భూక్యా గోపాల్, జెడ్పిటిసి మాలోతు బుజ్జి మోతిలాల్ నాయక్, ఎన్వి సుబ్బారావు లు అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆదివారం మండలంలోని పలు గ్రామాలలో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొని అంబేద్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు నివాళులర్పించిన సందర్భంగా ప్రసంగించారు. అంటరానితనాన్ని వ్యతిరేకిస్తూ దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు అంబేద్కర్ అని అన్నారు.దేశంలో అన్ని మతాలు, తెగలు, దళితులు, గిరిజనులు, వెనుకబడిన కులాలు తదితర వర్గాలకు సమ న్యాయం జరిగేలా, వారి హక్కులకు భంగం వాటిల్లకుండా ఉండేందుకు, సర్వసత్తాక సౌర్వభౌమాధికారాన్ని దక్కించుకొనేందుకు వీలుగా అంబేద్కర్ రాజ్యంగాన్ని రూపొందించారని ప్రశంసించారు. ఆయా కార్యక్రమాలలో ఎంపీటీసీ వెంకట్ విజయ నాయక్ , నాయకులు ముళ్ళ మట్టయ్య, వెంకటేష్ ,రాకేష్, నాగరాజు, సైదా, వీరన్న, జ్యోతి, ఉమా శేషు, శ్రీకాంత్, చంటి, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు





మోతె ఏప్రిల్ 14(ప్రజాజ్యోతి ): ప్రపంచం గర్వించదగ్గ మేధావి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను మోతె మండల కేంద్రంలోని కస్తూరి భా గాంధీ బాలికల పాఠశాలలో ఆదివారం నూతన ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ సర్పంచ్ మెట్టు అలివేలు నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి జయంతి ఉత్సవాలను ఘనంగా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... దేశంలో యువత అందరూ అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.బాబా సాహెబ్ గొప్పతనాన్ని,త్యాగాన్ని వివరిస్తూ అంబేద్కర్ కొందరివాడు కాదు అందరివాడని ఆయనను ఈ సమాజం ఆదర్శంగా తీసుకోవాలన్నారు.ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మాలోతు.కోటి మాట్లాడుతూ నూతన కార్యవర్గం ఆధ్వర్యంలో మహనీయుని జయంతి వేడుకల కార్యక్రమం విద్యార్థుల మధ్య జరుపుకోవడం మాకు అనందనియంగా ఉందన్నారు. అనంతరం విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ దోసపాటి. రాములు,ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ఏర్పుల.సాయికృష్ణ, ఉపాధ్యక్షులు గురిజాల.వెంకన్న, ఉపాధ్యాయురాళ్లు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు...

# రెవెన్యూ డివిజన్ ఏర్పాటు పై అధికార ప్రకటన ఇవ్వాలి



విలేకరులతో మాట్లాడుతున్న ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ కన్వీనర్ పసుపునూరి వీరేశం

ఆలేరు, మార్చి 14, (ప్రజాజ్యోతి): ఎన్నికలవేళ వాగ్దానాలు చేసిన నాయకులు అమలుకు సహకరించారని, ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తామని వంద రోజులు గడిచిన పట్టించుకోకపోవడం దారుణమని ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ కన్వీనర్ పసుపునూరు వీరేశం ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం ఆలేరు పట్టణం వైఎస్ఆర్ గార్డెన్ లో ఏర్పాటుచేసిన కమిటీ సమావేశంలో మాట్లాడుతూ ఆలేరు అన్ని రంగాలలో వెనుకబడిపోయిందని అభివృద్ధి జరగాలంటే రెవెన్యూ డివిజన్ ఏర్పాటు ఒక్కటే శరణ్యమని అన్నారు. గత ఐదు సంవత్సరాలుగా రెవిన్యూ డివిజన్ ఏర్పాటు కోసం ఎన్నో ఉద్యమాలు, ధర్నాలు చేసిన ఫలితం శూన్యమని, బి ఆర్ ఎస్ ప్రభుత్వం రెవెన్యూ డివిజన్ పై అధికార ప్రకటన చేసి మోసం చేశారు తప్ప సాధించింది ఏమీలేదని, అందుకే ఇక్కడి ప్రజలు ఆ పార్టీకి తగిన గుణపాఠం చెప్పి కాంగ్రెస్ పార్టీకి పట్టం కడితే 100 రోజుల్లోపు ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తామని మాట తప్పాడని అన్నారు. నాలుగు నెలలు గడుస్తున్న రెవిన్యూ డివిజన్ ఏర్పాటుపై అధికార ప్రకటన రాలేదని, వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఎమ్మెల్యే ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటుపై స్పష్టమైన వైఖరి ప్రకటించాలని, భువనగిరి స్థానం నుండి పోటీ చేసే అన్ని రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్థులు ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటుపై స్పష్టమైన వైఖరి ప్రకటించి ప్రజల్లోకి వెళ్లి ఓట్లు అడగాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. తమ డిమాండ్లను, ఇక్కడ ప్రజల చిరకాల వాంఛను తీర్చలేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పోరాట కమిటీ కో కన్వీనర్లు రాచకొండ జనార్ధన్, చెక్క వెంకటేష్, కల్లెపు అడవయ్య, కిమిడి ఉప్పలయ్య, పంగా రవి, అంజిబాబు ఆంజనేయులు ఎండి సలీం, కమిటికరి అశోక్, అశోక్ గంప కృష్ణ మంచన మల్లేష్ తదితరులు ఉన్నారు.

## బహదూర్ పేట కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ ఎన్నిక

నూతన కమిటీని సన్మానిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



ఆలేరు, మార్చి 14, (ప్రజాజ్యోతి): ఆలేరు మున్సిపాలిటీ ఆరో వార్డు బహుదూర్ పేటలో కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీని ఎన్నుకున్నారు. వార్డు అధ్యక్షునిగా వట్టిపల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడగా ఖమ్మం పల్లి శివకుమార్, ప్రధాన కార్యదర్శిగా పుప్పాల రాజేష్, ఊత పవన్, యువజన అధ్యక్షునిగా పరిష నరేష్, ఉపాధ్యక్షుడిగా నీలం కార్తీక్, ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా సంగి రంజిత్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన కమిటీని బహుదూర్ పేట కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్ కూళ్ళ నర్సింలు, వట్టిపల్లి సిద్ది మల్లయ్య, వట్టిపల్లి రాజు, కూళ్ల జహంగీర్, వట్టిపల్లి లక్ష్మణ్, రాములు, అంగిడి ఆంజనేయులు, వెంకటేష్, బిక్షపతి, వట్టిపల్లి వినయ్ తదితరులు ఘనంగా సన్మానించారు.

## క్రికెట్ విజేతలకు బహుమతుల ప్రదానం

ఎం పి పి భూక్య గోపాల్

పాలక వీడు, ఏప్రిల్ 14( ప్రజా జ్యోతి): సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం రాఘవాపురం గ్రామం రాఘవ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ఎంపీపీ భూక్య గోపాల్ హాజరయ్యారు. ఈకార్యక్రమంలో పాల్గొని ఫైనల్ మ్యాచ్‌లో మొదటి బహుమతి గెలిచినా బెట్టతండా మోతిలాల్ యువసేన జట్లకి 15,116 రూ. బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ గోపాల్ మాట్లాడుతూ. ఉమ్మడి నల్గొండ జిల్లా రాఘవ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లకు పలు మండలాల నుంచి జట్లు పాల్గొన్నాయని, ఈ పోటీలో మొదటి బహుమతి గెలిచినా బెట్టతండా మోతిలాల్ యువసేన జట్టును అభినందించి బహుమతులను అందించారు. పలువురు క్రీడాకారులు తమ ప్రతిభతో మెడల్స్ రాబట్టు కోవడం హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు. మండలంలో క్రీడలను ప్రోత్సహించే యువతకు తన వంతు సహాయ సహకా రాలు ఉంటాయని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో. మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బెల్లంకొండ నరసింహారావు. మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు బుడిగె సైదులు. గోపాల్. లొడంగి సైదులు. తదితరులు పాల్గొన్నారు..



## ఘనంగా బిఆర్ అంబేద్కర్ 133 వ జయంతి ఉత్సవాలు



హుజూర్ నగర్, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి): మాల మహానాడు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో హుజూర్ నగర్ అడ్డరోడ్డు సెంటర్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతిని మాల మహానాడు పట్టణ అధ్యక్షుడు దగ్గుపాటి బాబురావు అధ్యక్షతన ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి పూలమాలలతో ఘన నివాళులర్పించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ భారత సామాజిక చైతన్య విప్లవ నాయకుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ రూపశిల్పి, నవ భారత నిర్మాత చైతన్య భారత రాజ్యాంగ రచయిత, అణగారిన వర్గాలలో, సాంఘీక, రాజకీయ, నిత్య సమర శీలి, భారతరత్న డా,,బాబా సాహెబ్ అంబేద్కర్ ,చరిత్ర తత్వశాస్త్రాలు ఆమూలాగ్రం అధ్యయనం చేసి ప్రజల ఆర్తిని అందుకొని అసమానతలు,ఆర్ద్రత, ఆకలి పై అవిశ్రాంత పోరాటం చేసి నవ భారత నిర్మాణానికి పునాదులు వేశారని అన్నారు. కార్యక్రమంలో పివి రావు మాల మహానాడు జాతీయ ఉపాధ్యక్షులు పోతుల జ్ఞానయ్య, జిల్లా కార్యదర్శి ఇట్టి మల్ల బెంజిమెన్, జిల్లా ఉపాధ్యక్షులు గొట్టిముక్కల రాములు, జిల్లా కార్యదర్శి దాసరి పున్నయ్య. కొమ్ము శీను. దాసరి ధనమూర్తి,బోల్లెద్దు ధనమ్మ జైలు. చిలక బత్తిని సౌజన్య ధనంజయ్. లచ్చి మల్ల నాగేశ్వరరావు, కోల్లపూడి చంటి శ్రీనాథ్. పాలడుగు రాజు. చప్పిడి సైదులు. రాష్ట్ర అధ్యక్షుడు లచ్చి మల్ల నరసింహారావు. రాష్ట్ర అధ్యక్షురాలు సరూప. అంతోటి జ్యోతి. రాష్ట్ర కార్యదర్శి చప్పిడి సావిత్రి. పాశం నరసింహారావు. జెట్టి ప్రసాద్. ఇట్టి మల్ల శీను. బోల్లెద్దు నారాయణ. లచ్చిమల్ల హరీష్. నూక తొట్టి ప్రమోద్ కుమార్. బండి భాస్కర్. అనిల్. రంజిత్. తాళ్ల ప్రసాద్. వీసం రాములు. రాము. గొబ్బి రాము. ఉండేటి కిషోర్, అనిల్. ఉండేటి ప్రవీణ్. బొల్లెద్దు అరుణ్, వంశీ. క్రాంతి కుమార్. పాలడుగు వెంకటేశ్వర్లు. చెన్నకేశవులు. వినోద్. క్రాంతి కుమార్. మెండం పెద్ద లచ్చినరసు, పలుకూరి పున్నయ్య. సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## పాలకీడు మండల కేంద్రంలో ఘనంగా అంబేద్కర్ జయంతి

అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి
భారతదేశానికి అంబేద్కర్ స్ఫూర్తిదాత
ముఖ్య అతిథులు బైరెడ్డి నాగలక్ష్మి జితేందర్ రెడ్డి
వై సర్పంచ్ కొండ శ్రీను మల్లమ్మ
ఎంపీటీసీ మీసాల ఉపేందర్



పాలక వీడు, ఏప్రిల్ 14( ప్రజాజ్యోతి): భారత రాజ్యాంగ నిర్మాత, న్యాయ కోవిదుడు, రాజనీతిజ్ఞుడు,అంటరానితనం వివక్షతలను నిర్మూలన చేసిన గొప్ప సంఘసంస్కర్త,బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి పేదల పెన్నిధి,భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 133 జయంతిని, పాలకీడు మండల కేంద్రంలో ఘనంగా నివాళులర్పించారు. బైరెడ్డి నాగలక్ష్మి జితేందర్ రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు కొనసాగించాలని అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా అందరూ పనిచేయాలని అసలు అంబేద్కర్ వల్లనే మనకు తెలంగాణ వచ్చిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు గ్రామ పెద్దలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ ప్రోగ్రాంను విజయవంతం చేశారు.

## జార్జి రెడ్డి ఆశయాలతోనే శాస్త్రీయ విద్య విధానం



కోదాడ టౌన్ ఏప్రిల్ 14 ( ప్రజా జ్యోతి): న్యూక్లియర్ ఫిజిక్స్ గోల్డ్ మెడలిస్ట్ ఉస్మానియా అరుణతారం కామ్రేడ్ జార్జిరెడ్డి ఆశయాలతోనే శాస్త్రీయ విద్యా విధానం సాధ్యమని పూర పిడిసి విద్యార్థులు రాపర్తి రామ నరసయ్య నారపరాజు హరికిషన్ రావు పేర్కొన్నారు ఆదివారం కోదాడ లాల్బంకలలో ఆయన వర్ధంతి పురస్కరించుకొని జార్జి రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసిన వాళ్ల అర్పించారు.. ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేశారని పేర్కొన్నారు.. శాస్త్రీయ విద్యా విధానంతోనే సమాజ మార్పు సాధ్యమని విద్యార్థులను చైతన్యం చేసిన మహనీయుడని పేర్కొన్నారు కాగా రాజ్యాంగ రచన సంఘ అధ్యక్షులు సామాజిక విప్లవకారులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు కుల రహిత సమాజం కోసం అంబేద్కర్ కృషి చేశారని కొనియాడారు ఈ కార్యక్రమంలో పిడిఎస్యు పూర్వ విద్యార్థులు హరికిషన్, మురళి, వీ నరసింహారావు, బసవయ్య, బి మురళి, అరుణోదయ జిల్లా అధ్యక్షులు ఉదయగిరి, పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు సింహాద్రి, పి వై ఎల్ జిల్లా కార్యదర్శి రవి, నరేష్, సైదులు, అనంతరాములు, మహేష్, రమేష్, నాగరాజు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## రామాపురం గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



చిలుకూరు : ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి) : చిలుకూరు మండల పార్టీ అధ్యక్షులు కీత వెంకటేశ్వర్లు మరియు రామాపురం కాంగ్రెస్ పార్టీ వేమూరి నాగేశ్వరావు సీనియర్ నాయకులు రామాపురం ఉపసర్పంచ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వేమూరి శ్రీనివాసరావు ఆదేశానుసరం మన రామాపురం గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో చిలుకూరు వైస్ ఎంపీపీ జనపనేని జానకికృష్ణారావు మరియు మైనారిటీ నాయకులు ఎస్.కె పాషామియా గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు బడేటి వెంకయ్య గ్రామ కాంగ్రెస్ నాయకులు అమరగాని సైదులు, కాంగ్రెస్ నాయకులు అమరగాని కృష్ణ మాజీ వార్డ్ మెంబెర్ ఆలేటి నాగరాజు మాజీ ఎస్ఎంసి చైర్మన్ వేర్పుల రాజేష్ (పాపారావు ) మరియు మీసాల భగత్ ఆలేటి లక్ష్మణ్, కత్తి శ్రీనివాస్ , ఆరెకంటి ప్రశాంత్ , గిద్దె మురళి కృష్ణ , కత్తి వీరబాబు, చిర్రా రమేష్, చిర్రా రాంబాబు, ఎస్.కె బాబా , మీసాల మట్టయ్య, ఎస్.కె గౌస్, దూదిపాళ్ళ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వృద్ధుడు మృతి

నార్కట్ పల్లి ఏప్రిల్ 14( ప్రజా జ్యోతి) నల్గొండ జిల్లా నార్కట్పల్లి మండలం గోపులాయపల్లి గ్రామ శివారులో వాహనం ఢీకొని వృద్ధుడు మృతి చెందిన సంఘటన ఆదివారం వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గోపాలపల్లి గ్రామం నుండి వృద్ధుడు నడుచుకుంటూ వెళు తుండగా ఆ సమయంలో విజయ వాడ వైపు నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న తెలుపు రంగు కలిగిన గుర్తుతెలియని కారు డ్రైవర్ తన కారును అతివేగంగా, అజాగ్రత్తగా నడుపుతూ రోడ్డుపై వెళ్తున్న గుర్తుతెలియని వ్యక్తికి టక్కరించి వెళ్లిపోగా, అట్టి వ్యక్తి తలకు బలమైన గాయాలయి అక్కడక్కడే మృతి చెందాడు. కాపులపల్లి గ్రామపంచాయతీ సెక్రటరీ ఫిర్యాదు మేరకు నార్కెట్పల్లి ఎస్సై అంతిరెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించామని తెలిపారు.

# జై భీమ్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు ఘనంగా నివాళులు

అంబేద్కర్ విగ్రహం ఎదుట అఖిలపక్ష నాయకులు





ఆలేరు, ఏప్రిల్ 14, (ప్రజాజ్యోతి): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి పురస్కరించుకొని ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో జై భీమ్ యువజన సంఘం ఆధ్వర్యంలో అనాధలకు అరటి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. ఓటు ద్వారా రాజ్యాధికారాన్ని చేజిక్కించుకునేందుకు అవకాశం కల్పించిన మహనీయుడని, ఎన్నో అవమానాలు ఎదుర్కొని విద్య ద్వారానే బ్రతుకు మారుతుందని అందరికీ విద్య అవకాశాలు దక్కాలని తన జీవితాంతం జ్ఞానం కోసం పరితపించాడని కొనియాడారు. దేశానికి రిజర్వ్ బ్యాంక్ సృష్టించిన గొప్ప వ్యక్తి, అందరికీ సమాన హక్కులు దక్కాలని కులమతాలు రూపుమాపాలని పరితపించిన అంబేద్కర్ ఆశయం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని, భారత కరెన్సీ పై అంబేద్కర్ ప్రతిమను ముద్రించాలని డిమాండ్ చేశారు. నేడు భారత రాజ్యాంగం ప్రమాదంలో ఉందని భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరి మీద ఉందని రాజ్యాంగ రక్షణ కోసం మేధావులు బహుజనులు ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ యువజన గౌరవ అధ్యక్షుడు గడ్డం నాగరాజు, ఆలేరు ఎంపీపీ గంధ మల్ల అశోక్, మాజీ సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీప్రసాద్ రెడ్డి, బక్క రాంప్రసాద్, మోత్కూరి ఐలయ్య, బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేశ్వరరాజు, బహుజన నాయకులు తుంగ కుమార్, బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జంగా స్వామి, గొట్టం విజయేందర్ రెడ్డి, రజక సంఘం అధ్యక్షుడు మామిడాల బాల మల్లేష్, ప్రముఖులు ఏ రఘుపతి రెడ్డి, భీమగోని సంతోష్ గౌడ్, ఉగాది సోమిరెడ్డి, పి మాధవరెడ్డి, బండపల్లి మహేష్, ముదిరాజ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు గుర్రాల బాలకృష్ణ, యువజన నాయకులు భానుచందర్, ఆరె పాండు, బండపల్లి మహేష్, సొంటెం మహేష్, ప్రవీణ్, చాడ రాజు, గుర్రాల బాలరాజు, జంగా రవి, మిట్టపల్లి వీరస్వామి, ఏదునూరి భాస్కర్, తేరాల సిద్దు, బల్లెపు సంపత్ కుమార్, మేకల చంద్రశేఖర్, కొంగరి వెంకటేష్, పరుష బంగారయ్య, బల్లెపు నాగరాజు, మేకల రాజలింగం, బల్లెపు శ్రీకాంత్, తమ్మడి సంపత్, పరుష ఆంజనేయులు, మద్దూరు బాలరాజు తదితరులున్నారు.

## డిపిఆర్‌ఓను సన్మానించిన ఆలేరు జర్నలిస్టులు

డిపిఆర్‌ఓ వెంకటేశ్వరరావును సన్మానిస్తున్న జర్నలిస్టులు.



ఆలేరు, మార్చి 14, (ప్రజాజ్యోతి): జిల్లా పౌర సంబంధాల అధికారి పి వెంకటేశ్వరరావును ఆలేరు జర్నలిస్టులు ఘనంగా సన్మానించారు. ఆదివారం ఆలేరు పట్టణంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించడానికి జిల్లా కలెక్టర్ తో వచ్చిన డిపిఆర్ఓ వెంకటేశ్వర్ రావు ను ఆలేరు జర్నలిస్టులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ప్రభుత్వానికి, జర్నలిస్టులకు వారధిగా పనిచేస్తున్న ఆయనను అభినందించారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి, సహకారం తప్పక ఉంటుందని, జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తెచ్చి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు లు యంబ నర్సింలు, కందుకూరి సోమయ్య, విలేకరులు ఎండి కుర్షిద్ పాషా, వెలగల కుమారస్వామి, గుండు మహేందర్, ఆరే భాను ప్రసాద్, ముల్లక్కల రవికుమార్, ఆరే సాయి కుమార్, బోడ నరేష్, జూకంటి బీరప్ప తదితరులు ఉన్నారు.



## రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళి

హాలియా,ఏప్రిల్14(ప్రజా జ్యోతి) : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఏకే ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఆదివారం హాలియా మున్సిపాలిటీ బస్టాండ్ ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని అన్నారు.నేటి యువతకు నేటి యువతకు అంబేద్కర్ మార్గదర్శకమని చెప్పారు.బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఆయన కృషి ఎంతో గొప్పదని కొనియాడారు.అనంతరం పలువురు బాటసారులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మాల మహానాడు అధ్యక్షుడు నామ లింగయ్య, మండల అధ్యక్షుడు జానయ్య, జంగాల బిక్షమయ్య, మున్నూరు కాపు సంఘం ఉపాధ్యక్షుడు తుమ్మర గోటీ రమేష్,గోవింద్,పేర్ల బాలు,గుర్రం అమరేందర్ రెడ్డి, కాసారం శ్రీను,పొట్టే పాక కళ్యాణ్, మన్నెం కోటి, శేఖర్ గౌడ్, మోకరాల అనిల్,వట్టే మోహన్ రాజు యాదవ్, విగ్నేష్,దళిత సంఘాల నాయకులు,ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన సదస్సు

ఎస్ ఐ. జి అజయ్ కుమార్



నడిగూడెం మండల కేంద్రంలో ఆటో డ్రైవర్లకి ట్రాఫిక్ రూల్స్ నియమ నిబంధనల మీద అవగాహన కల్పించడం జరిగింది. సూర్యాపేట జిల్లాలో గత నెలలో ఎక్కువగా ప్రమాదాలు గురై సుమారుగా 30 మంది మరణించడం జరిగింది. ఇవన్నీ ఆటో ప్రమాదాలే ఆటో డ్రైవర్లకి పరిమితికి మించి ఎక్కువ మందిని ఎక్కించుకోరాదని పోరాటం జరిగింది ప్రయాణిస్తున్న ఆటోలని కేసులు బుక్ చేసి కోర్టుకు పంపడం జరుగుతుందని ఎస్ఐ గారు ఆటో డ్రైవర్ కి హెచ్చరికలు జారీ చేశారు...

## కల్మలచెరువు గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ 133 వ జయంతి ఉత్సవాలు



గరిడేపల్లి ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి): రాజ్యాంగ రూపశిల్పి, అణగారిన వర్గాలలో,సాంఘీక, రాజకీయ చైతన్యం తెచ్చిన, నిత్య సమర శీలి డా:అంబేద్కర్ అని మాజీ జెడ్పీటీసీ బచ్చలకూరి మటయ్య అన్నారు.ఆదివారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కల్మల్ చెరువు గ్రామంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తు తరాలు అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకుపోవాలని అన్నారు. అంబేద్కర్ కొందరి వాడు కాదని ,అందరివాడని వాడని అన్నారు.ఈ కార్యక్రమంలో కల్మలచెరువు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మీసాల యోహాన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండ్ల సత్యనారాయణ రెడ్డి, బొల్లగాని నాగేష్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కృష్ణ ప్రసాద్,మాజీ వార్డు మెంబర్ ప్రేమ్ కుమార్,అమరవరపు రాము, మీసాల లక్ష్మీనారాయణ, అమరవరపు బాబు,సైదులు,శ్రీను, నాగయ్య,తదితరులు పాల్గొన్నారు.

## చౌడం శ్రీరామ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



కోదాడ టౌన్ ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి): కోదాడ మండలం దొరకుంట గ్రామానికి చెందిన పాశం నాగేశ్వరరావు కాళ్లకు సర్జరీ కావడంతో గత మూడు నెలలుగా మంచానికి పరిమితమయ్యాడు. ఫోటోగ్రాఫర్ గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్న నాగేశ్వరావు కదలలేని పరిస్థితి ఉండడంతో కుటుంబ ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా మారింది. నాగేశ్వరావు కుటుంబ పరిస్థితి చూసి చలించిన చౌడం శ్రీరామ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు చౌడం హనుమంతరావు ఆదివారం నాగేశ్వరరావు పరామర్శించి ఆరోగ్య పరిస్థితిలో అడిగి తెలుసుకుని అనంతరం ఐదువేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా హనుమంతరావు మాట్లాడుతూ... అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని నాగేశ్వరరావుకు ఆర్థిక సహాయం అందించడం సంతోషంగా ఉందని ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇంకా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గద్దల వెంకటేశ్వర్లు, భీమల బ్రహ్మం పాలడుగు సైదులు, అమ్మ ప్రేమ అమృతం స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ వెంకటేశ్వర్లు, బూరెల కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.



## బొడ్రాయి ప్రతిష్టలో మాజీ ఎమ్మెల్యే

హాలియా,ఏప్రిల్14(ప్రజా జ్యోతి) : అనుముల మండల పరిధిలోని పాలెం గ్రామంలో సీతారామ స్వామి ధ్వజస్తంభం బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ హాజరై సీతారామ చంద్ర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం బొడ్రాయి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్ట కార్యక్రమానికి విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ యడవల్లి విజయేందర్ రెడ్డి లను ఘనంగా శాలువా కప్పి సత్కరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ ఆప్కాబ్ చైర్మన్ యడవల్లి విజయేందర్ రెడ్డి,జిల్లా బీఆర్ఎస్ నాయకులు మహేందర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు,పిడిగం నాగయ్య,జటావత్ రవి నాయక్, ఎంపీటీసీ ఊర్లకొండ వెంకటయ్య, సురభి రాంబాబు,చాపల సైదులు, యూత్ అధ్యక్షుడు సైదాచారి, బిల్లా కంటి శ్రీను,నాదెండ్ల వెంకటేశ్వర్లు, బుర్రి మొగులయ్య,రెడ్డిపల్లి జానకి రాములు,గౌరు సాయి,కాట్నం సతీష్ గౌడ్,తెలకపల్లి సాయి,తెలకపల్లి సందీప్,బ్రహ్మాచారి,శివ,కోటేష్, సాయి,రమేష్, నాగరాజు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటిన కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఉషయ్య



నార్కట్ పల్లి ఏప్రిల్ 14( ప్రజా జ్యోతి) నార్కట్పల్లి పట్టణ పరిధిలోని నల్గొండ రోడ్డులో ఫ్లైఓవర్ దగ్గర స్కూటీ, బైకు ఢీకొనడంతో బి. వెల్లంల గ్రామానికి చెందిన దామర యాదయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. అతని నార్కపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తుల ఊశయ్య స్థానిక కామినేని హాస్పిటల్ లో చేర్పించి మెరుగైన చికిత్స అందించాలని ఆయన కోరారు.

# కొమ్ము శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు

**పాల్గొన్న ఎమ్మెల్యే బిఎల్ఆర్, ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి**



మిర్యాలగూడ, ఏప్రిల్ 14, ( ప్రజా జ్యోతి): భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను మిర్యాలగూడలో అణగారిన వర్గాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు, కౌన్సిలర్ కొమ్ము శ్రీనివాస్ ఆధ్వర్యంలోఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బి ఎల్ ఆర్ ), నల్లగొండ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిలు హాజరయ్యారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి సాగర్ రోడ్ లోని అంబేద్కర్ విగ్రహం వరకు బహుజన నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. రహదారి పైనున్న అంబేద్కర్ విగ్రహాల కు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు మాట్లాడుతూ అణగారిన వర్గాల అభివృద్ధి కోసం, హక్కుల కోసం ఎనలేని పోరాటం చేసిన అంబేద్కర్, రాజ్యాంగం లో పొందుపరిచి సమ సమాజ నిర్మాణం కోసం కృషి చేశారన్నారు. అంబేద్కర్ను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ సమాజాభివృద్ధి కోసం పాటుపడుతూ ముందుకు పోవాలన్నారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేసే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, రాష్ట్ర నాయకుడు దీరావత్ స్కైలాబ్ నాయక్, ఇరుగు మధు, తలకొప్పుల సైదులు, బెజ్జం సాయి, పొదిల శ్రీనివాస్, తమ్ముడ బోయిన అర్జున్, రామకృష్ణ,శ్రవణ్,కాంగ్రెస్ నాయకులు,బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.





## నేటి యువత అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

**అంబేద్కర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏసుమల్ల రాములు**

మఠంపల్లి ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి: మఠంపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రం లోని ఎస్సీ కాలనీలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతిని అంబేద్కర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏసుమల్ల రాములు అధ్యక్షతన ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలతో ఘన నివాళులర్పించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ భారత సామాజిక చైతన్య విప్లవ నాయకుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ రూపశిల్పి, నవ భారత నిర్మాత చైతన్య భారత రాజ్యాంగ రచయిత,అణగారిన వర్గాలలో,సాంఘీక,రాజకీయ, నిత్య సమర శీలి,భారతరత్న డా,,బాబా సాహెబ్ అంబేద్కర్ ,చరిత్ర తత్వశాస్త్రాలు ఆమూలాగ్రం అధ్యయనం చేసి ప్రజల ఆర్తిని అందుకొని అసమానతలు,ఆర్ధత, ఆకలి పై అవిశ్రాంత పోరాటం చేసి నవ భారత నిర్మాణానికి పునాదులు వేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో వల్లపుదాసు మహేష్ గౌడు, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మాతంగి జోజి, గ్రామ శాఖ అధ్యక్షుడు కొత్తపల్లి శౌరి, పిఎసిసి మాజీ చైర్మన్ దైద రాయలు, కర్నే వెంకటేశ్వర్లు, మీసాల మధుబాబు, చింతల నాగయ్య, దగ్గుపాటి రాజా, సాయమ్మ, ప్రసాద్, మట్టయ్య, బాలరాజు ,కాంతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## నల్గొండ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘువీర్ రెడ్డికి మద్దతు ప్రకటించిన భట్రాజ్ సంక్షేమ సంఘం



మిర్యాలగూడ ఏప్రిల్ 14, ( ప్రజా జ్యోతి ):నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కుందూరు రఘువీర్ రెడ్డికి ఆదివారం మిర్యాల గూడ లో తెలంగాణ రాష్ట్ర భట్రాజ్ సంక్షేమ సంఘం యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు కూరపాటి నరసింహారాజు, రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీ సభ్యుడు సరికొండ రుషికేశ్వర్ రాజులు మర్యాదపూర్వకంగా కలిసి సంపూర్ణ మద్దతు తెలియజేశారు, భట్రాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడంలో పూర్తి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమం లో సూర్యాపేట జిల్లా యువజన అధ్యక్షులు రఘురామరాజు , రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి బొల్లెపల్లి సత్యనారాయణ రాజు , నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు కారంపూడి విజయ్ రాజు , మధుసూధన్ రాజు, దూపాటి రంజిత్ రాజు తదితరులు పాల్గొన్నారు .

## అంబేద్కర్‌కు ఘన నివాళులర్పించిన మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య

**అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న చైర్మన్**



ఆలేరు, ఏప్రిల్ 14, (ప్రజాజ్యోతి): డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133 వ జయంతి పురస్కరించుకొని ఆదివారం ఆలేర్ పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రాయపురం నరసింహులు, కో ఆప్షన్ సభ్యుడు సీసా రాజేష్ గౌడ్, ఎండి రియాజ్,బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కుండే సంపత్, ఆడెపు బాలస్వామి, జెల్లీ నరసింహులు, పాసికంటి శ్రీను, పత్తి వెంకటేష్, జూకంటి ఉప్పలయ్య, గజరాజు వెంకటయ్య తదితరులున్నారు.

## ఘనంగా అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు



మఠంపల్లి,ఏప్రిల్14 ప్రజా జ్యోతి: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఎల్ హెచ్ పి ఎస్,దళిత నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఆదివారం మఠంపల్లి మండల కేంద్రంలో సెంటర్లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని అన్నారు.నేటి యువతకు నేటి యువతకు అంబేద్కర్ మార్గదర్శకమని చెప్పారు.బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఆయన కృషి ఎంతో గొప్పదని కొనియాడారు.అనంతరం పలువురు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు మాలతు నాగు నాయక్,దళిత నాయకుడు దేవపంగు ప్రసాద్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వస్తువుల రామయ్య,రిపోర్టర్ రవీందర్ నాయక్, దళిత నాయకులు నాగరాజు, మట్టయ్య సైదులు, మల్లేష్ ,వీరస్వామి, బుంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## తాటి చెట్టు పైనుండి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలు



భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి): తాటి చెట్టుపై నుండి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలైన సంఘటన భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీలోని ముక్తాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఇటమోని బాలయ్య అనే వ్యక్తి తన స్వగ్రామమైన ముక్తపుర్ గ్రామంలో కళ్ళు గీసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. రోజువారీగా శనివారం రోజున సాయంత్రం సమయంలో తాటి చెట్టు ఎక్కిన క్రమంలో ఒక్కసారిగా కాలు జారడంతో పైనుండి కిందపడడం జరిగింది. వెంటనే సంఘటన స్థలంలో ఉన్న ప్రజలు అప్రమత్తమై అతడ్ని పోచంపల్లిలోని ప్రైవేట్ హాస్పిటల్ కు తరలించగా వారు మెరుగైన వైద్యం కోసం హైదరాబాదులోని ప్రైవేట్ హాస్పిటల్ కి పంపించారు. ఆయనకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటనతో గ్రామంలో ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. గీత కార్మికులు నిత్యం ప్రమాదంలో ప్రాణాలు అరి చేతిలో పట్టుకొని పొట్టగడుపుతున్నారు. కావున ప్రభుత్వం రక్షణ చర్యలు తీసుకోవాలని గీత కార్మికులు కోరుతున్నారు.

## మున్సిపల్ చైర్మన్ సహకారంతో అంబేద్కర్ జయంతి వేడుకలు



హాలియా,,ఏప్రిల్14 (ప్రజా జ్యోతి) : హాలియా మున్సిపాలిటీ పరిధిలోని ఇబ్రహీంపేటలో భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను సామాజిక కార్యకర్త లింగాల ప్రభాకర్ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమానికి గ్రామ యువకులు అత్యధిక సంఖ్యలో పాల్గొని రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం పాఠశాల విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు,జామెట్రీ బాక్సులు,పెన్నులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ మాజీ డైరెక్టర్ అక్బర్ ఖాన్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు అంజాద్ ఖాన్, పిఎసిఎస్ డైరెక్టర్ నల్లబోతు వెంకటయ్య యాదవ్ ఈగల రాములు, విశ్వనాధుల సైదాచారి,దుబ్బాకుల సైదులు, పేరూరి కోటి,నల్లబోతు యాదయ్య యాదవ్,రమేష్,లింగాల చంద్రయ్య, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ మార్గం ఆదర్శనీయం

**ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్చందర్ రెడ్డి**

సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 14, (ప్రజాజ్యోతి) : భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ సూచించిన మార్గాన్ని అందరూ ఆచరించాలని ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్చందర్ రెడ్డి అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో అంబేద్కర్ 133 వ జయంతి వేడుకలను ఆదివారం అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ జయంతి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా స్థానిక ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్చందర్ రెడ్డి పాల్గొన్నారు. ఆయన విగ్రహానికి , చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లనే నేడు ప్రజా ప్రతినిధులుగా, ఉద్యోగులుగా అన్ని వర్గాలకు అవకాశాలు వస్తున్నాయని తెలిపారు. ఆయన చూపించిన ప్రజాస్వామ్యాన్ని ప్రతి ఒక్కరూ కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కట్ట గాలిబ్, వివిధ పార్టీల నాయకులు ,అంబేద్కర్ సంఘం నాయకులు గుత్తా ప్రేమ్చందర్ రెడ్డి, మందుగుల బాలకృష్ణ, చిలువేరు అంజయ్య, ఉప్పల లింగస్వామి, ఎర్రోళ్ల వెంకటేశం, బల్లెం రామస్వామి, వీరమల్ల కార్తీక్ గౌడ్, మహేశ్వరం స్వామి, సత్యనారాయణ, గుండమల్ల సతీష్, జక్కడి చంద్రారెడ్డి, గునుగంటి రాజు, ఉప్పల నాగరాజు, రేవనపల్లి గోపాల్ చెరుకు సత్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

## దళిత కుల పోరాట సమితి ఆధ్వర్యంలో కొల్లూరులో పల్లెనిద్ర

పల్లె నిద్రలో భాగంగా కొల్లూరులో పోరాట సమితి నాయకులు



ఆలేరు, ఏప్రిల్ 14, (ప్రజాజ్యోతి): దళిత సంక్షేమం పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అణిచివేతను నిరసిస్తూ జిల్లా దళిత కుల పోరాట సమితి, మండల కమిటీ ఆధ్వర్యంలో ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో దళితవాడ పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా నాయకుడు ఎర్రన్న లింగస్వామి మాట్లాడుతూ దేశంలో దళితులపై దాడులు పెరిగిపోయాయని వారిపై దాడులు ఆపాలని ప్రభుత్వాల విజ్ఞప్తి చేస్తూ దళితులకు ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని అన్నారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ మాట్లాడుతూ పల్లెనిద్ర కార్యక్రమంలో భాగంగా కొల్లూరు గ్రామంలో దళిత వాడలో పల్లెనిద్ర కార్యక్రమం సందర్భంగా దళితులు ఎదుర్కొంటున్న కష్టనష్టాల గురించి వారిని అడిగి తెలుసు కొన్నామని, రాష్ట్రము ఏర్పడిన వారి బ్రతుకులు మాత్రం మారలేదని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ కు నివాళు లర్పిస్తూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం వారికి చట్టబద్ధంగా రావలసిన హక్కులు ఇప్పటి ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని, స్వతంత్రం వచ్చి 76 సంవత్సరాలు గడిచిన దళితుల బతుకులు మాత్రం మారలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు వారికి చట్టబద్ధంగా రావలసిన సంక్షేమ పథకాలను అందించి వారి నాదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హేమలత, టి ఆంజనేయులు, శేఖర్, నరసింహులు, గొట్టిపాముల శ్రీనివాసరావు, గాదపాక కిష్టయ్య, బొడ్డు ఆంజనేయులు, ఆశమ్మ తదితరులున్నారు.

## ఘనంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి

మునగాల ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి): మునగాల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామ శాఖ అధ్యక్షుడు కొమ్ము ఈదరావు అంబేద్కర్ జయంతి నీ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మునగాల మండల వైస్ ఎంపీపీ కొలిశెట్టి బుచ్చి పాపయ్యఅంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా బుచ్చి పాపయ్య మాట్లాడుతూ ఆర్థికవేత్త న్యాయ కోవిదుడు రాజనీతిజ్ఞుడు అంటరానితనం వివక్షలపై అలుపెరగని పోరాటం చేసిన మహనీయుడు భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న అవార్డు గ్రహీత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహనీయుడు ఆశయ సాధనకై పుడ రంకిత మౌదామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పుల జానకి రెడ్డి ,కాసర్ల కోటేశ్వరరావు, భీమ్పంగు శంకర్, ఎండి రషీద్, గండు అంజయ్య, కొండ రామంజి, అక్కినపల్లి రవి, మండల శ్రీను, వహీద్, గట్టు వెంకన్న ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# రైతుల నుండి ధాన్యం కొనుగోళ్లకు అన్ని ఏర్పాట్లు పూర్తి



ఆలేరు మార్కెట్ కు వస్తున్న జిల్లా కలెక్టర్. ధాన్యం కొనుగోళ్ల గురించి అధికారులను అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్.

ఆలేరు, ఏప్రిల్,14, (ప్రజాజ్యోతి):రైతులు తమ ధాన్యాన్ని బయట అమ్మకుండా కొనుగోలు కేంద్రాలకు తేవాలని, ప్రభుత్వం నిర్దేశించిన మద్దతు ధర పొందాలని జిల్లా కలెక్టరు హనుమంతు కే.జెండగే రైతులకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం భువనగిరి మండలం వీరవెల్లి, ఆత్మకూర్.ఎం మండల కేంద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ లోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, కొరటికల్ గ్రామంలోని కొనుగోలు కేంద్రాన్ని, ఆలేరు మండల కేంద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ లోని కొనుగోలు కేంద్రాలను సందర్శించి ధాన్యపు కొనుగోళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాల మేరకు తేవాలని, మద్దతు ధర పొందాలని, ధాన్యాన్ని బయట అమ్మవద్దని, ప్రతి ఒక్కరి నుండి ధాన్యం కొనుగోలు జరుగుతుందని, ఈ విషయంలో ఎలాంటి కంగారు పడవద్దని కోరారు. సకాలంలో రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి లారీలకు ఎత్తాలని,



మిల్లులలో త్వరగా అన్ లోడ్ అయ్యి తిరిగి లారీలు కొనుగోలు కేంద్రాలకు త్వరగా వచ్చేలా క్షేత్రస్థాయి పర్యవేక్షణ చేయాలని, రవాణా సమస్యలు లేకుండా సులభతరం చేయాలని అధికారులను ఆదేశించారు. ముందు వచ్చిన రైతుల నుండి ముందుగా కొనుగోళ్లు చేయాలని, హమాలీలను పెంచుకోవాలని, కాంటాలు పెంచాలని సూచించారు. టార్పాలిన్లు, గన్నీ బ్యాగుల పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆదేశించారు. ఆలేరులో ప్యాడీ క్లీనర్స్ తక్కువ ఉన్నాయని రైతులు కలెక్టరు దృష్టికి తెచ్చినప్పుడు ప్యాడీ క్లీనర్స్ అధికంగా ఏర్పాటు చేసి రైతులకు అందించాలని జిల్లా మార్కెటింగ్ అధికారిని ఆదేశిస్తూ పరిస్థితులను మానిటరింగ్ చేయాలని జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరుకు సూచించారు.

ఈ సందర్భంగా ఆలేరు మార్కెట్ కమిటీలో జిల్లా కలెక్టరు మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో 323 కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోళ్లు చేపట్టామని, ఇప్పటి వరకు 373 రైతుల నుండి 4 వేల మెట్రిక్ టన్నులకు పైగా ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, కొనుగోలు కేంద్రాలలో అన్ని వసతులు ఉన్నాయని, టార్పాలిన్లు, గన్నీ బ్యాంగులు, తేమ యంత్రాలు సరిపోను ఉన్నాయని, రైతుల నుండి కాంటా వేయగానే వెంటనే మిల్లులకు తరలించాలని సెంటర్ ఇన్చార్జీలకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామని, అధికారులు పర్యవేక్షిస్తారని, కొనుగోలు కాగానే ఒపిఎంఎస్ నమోదు చేసి రైతుల ఖాతాలలో డబ్బులు జమ చేయడం జరుగుతుందని అన్నారు. జిల్లా యంత్రాంగం కొనుగోళ్ల విషయంలో చాలా అప్రమత్తంగా ఉండి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూస్తామని, రైతులు కూడా తమ ధాన్యాన్ని నాణ్యతగా తేవాలని, మద్దతు ధర పొందాలని కోరారు. దళారులను నమ్మి మోసపోవద్దని రైతులకు హితవు పలికారు. ఈ కార్యక్రమాలలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు పి.బెన్ షాలోమ్, భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి అమరేందర్, జిల్లా మార్కెటింగ్ అధికారి సబిత, సివిల్ సప్లయ్ డి.ఎం.గోపీకృష్ణ, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాసరెడ్డి, జిల్లా సహకార శాఖ ఇన్చార్జీ అధికారి పి.ప్రవీణ్ కుమార్, తహశీలుదార్లు అంజిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్లు, మార్కెట్ కమిటీల సెక్రటరీలు, పాల్గొన్నారు.

## తాటి చెట్టుపై నుంచి పడి గీత కార్మికుడు మృతి




అడ్డగూడూరు ,ఏప్రిల్14 ప్రజా జ్యోతి న్యూస్ ౹: ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుంచి పడి మృతి చెందిన సంఘటన ఆదివారం అడ్డగూడూరు మండలంలోని చిన్నపడిశాల గ్రామంలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన పూజారి యాదయ్య గౌడ్(58) రోజువారి మాదిరిగా ఆదివారం ఉదయం శ్యామల గడ్డ సమీపంలో తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశత్తు జారి కింద పడడంతో తీవ్ర గాయాలయ్యాయి వెంటనే రైతులు చూసి కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో చికిత్స నిమిత్తం భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం హైదరాబాదులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు సాయంత్రం చికిత్స పొందుతూ మృతి చెందాడు.

## పిడిఎస్‌యూ ఆధ్వర్యంలో జార్జి రెడ్డి వర్ధంతి

జార్జి రెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

ఆలేరు,ఏప్రిల్ 14, (ప్రజాజ్యోతి): పి డి ఎస్ యూ సంస్థాపకుడు కామ్రేడ్ జార్జిరెడ్డి 52 వర్ధంతి పురస్కరించుకొని ఆదివారం ఆలేరు పట్టణంలోని పార్టీ కార్యాలయంలో జార్జిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుమార్, ఉదయ్ నువ్వు మాట్లాడుతూ విద్యార్థి ఉద్యమంలో ప్రగతిశీల ఆలోచనలతో, విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం గల మెత్తిన జార్జి రెడ్డి ఉస్మానియా విశ్వవిద్యాలయ కేంద్రంగా విద్యారంగ సమస్యలపై, విద్యార్థి హక్కులపై వారిపై జరుగుతున్న మూకదాడులపై తిరుగుబాటు చేసిన విద్యార్థి నాయకుడు కామ్రేడ్ జార్జి రెడ్డి అని అన్నారు. జార్జి రెడ్డి ఏ మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాటాలు చేశారు నేడు వారే పాలకులుగా మారి పదేళ్లుగా దేశంలో అరాచక పాలన చేస్తూ దేశాన్ని



విధ్వంసం చేసే విధంగా సంస్కరణలు చేస్తున్నారని, దేశంలోని విద్య వ్యవస్థను కాషాయకరణకు తెస్తూ, కలిసి చదువుకోవాల్సిన విద్యార్థుల మధ్య మతం అనే బూడలు నిర్మిస్తూ విద్యార్థులను విడదీస్తున్న మోడీ విధానాలను విద్యార్థి లోకం ఎదిరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు డి తిరుమల్, వేలందర్, అక్షయ్, శివాజీ, అభిషేక్, గౌతమ్, రాకేష్, శివమణి, ప్రవీణ్, గంట రాజు, జి చరణ్ తదితరులు ఉన్నారు.

## అంబేద్కర్ ఆలోచనా విధానాలతో ముందుకు సాగాలి



రాజ్యాంగ ఫలాలు ప్రతి ఒక్కరికి అందాలి. పీపుల్స్ ఎద్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో రైతుబజార్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు.

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి):భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ వ జయంతి సందర్భంగా పీపుల్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో రైతు బజార్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మేధావి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భారత దేశానికి అందించిన రాజ్యాంగ ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు ఆయన మనందరికీ కల్పించిన హక్కులతో సమాజంలో దళితులంతా నేడు ఉన్నతంగా జీవిస్తున్నారన్నారు.దళిత బడుగు బలహీన వర్గాల ప్రజలకు రాజ్యాంగం అందించిన ఫలాలు ప్రతి ఒక్కరికి అందాలని ఆకాంక్షించారు.అనంతరం పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో పీపుల్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి గత 14 రోజులుగా జ్ఞాన దీక్ష తీసుకున్న అంబేద్కరిస్టులు తమ దీక్షను విరమించారు.ఈ కార్యక్రమంలో జంగం కరుణాకర్,పీపుల్స్ ఎడ్యుకేషన్ సొసైటీ జిల్లా అధ్యక్షులు బొల్లెద్దు దశరథ,మాల మహానాడు ఐక్యవేదిక జిల్లా గౌరవ అధ్యక్షులు ఆశోద రవి,మాల మహానాడు ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు కట్ల మురళి,మాల మహానాడు ఐక్యవేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ట సైదులు,పంగ రెక్క సంజయ్,కోడి రెక్క సుధాకర్, తుమ్మ కొమ్మ విజయ్,వీర్జాల వేణు,బలరాం, భద్రాచలం,చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## నాగారం బంగ్లా లో శ్రీ శ్రీ శ్రీ గంగాదేవమ్మ తల్లి విగ్రహా ప్రతిష్టాపన



నాగారం ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి.: యాదవుల కులస్తుల ఆరాధ్య దైవమైన శ్రీ శ్రీ శ్రీ గంగాదేవమ్మ విగ్రహా ప్రతిష్టాపన నాగారం మండలం నాగారం బంగ్లా గ్రామంలో శ్రీకృష్ణ యాదవ్ కుల సంఘం ఆధ్వర్యంలో శ్రీ గంగాదేవమ్మ యాదవ్ సంగం వారు నూతన దేవాలయం నిర్మించి ఆదివారం అర్చకులు కాశీ లక్ష్మణ శర్మ, వేణు శాస్త్రి, దుర్గాప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో విగ్రహా ప్రతిష్టాపన, హెూమం, పూర్ణావతి , పోతురాజు ప్రతిష్టాపన , దిష్టి పూజ, కార్యక్రమాలను అంగరంగ వైభవం గా మంగళ హారతులతో, డప్పు వాయిద్యాల చేపట్టారు. అనంతరం తీర్థ ప్రసాదాలు (పులి హెూర) పంపిణీ చేశారు. భక్తులు, గ్రామస్తులు కొబ్బరికాయలు, మొక్కులు చెల్లించుకున్నరు. ఈ కార్యక్రమంలో గ్రామాల్లోని యాదవ సంఘ కులస్తులంతా పాల్గొన్నారు.

# ప్రపంచ మేధావి అంబేద్కర్ ఆదర్శం



**మాజీ సర్పంచ్ మునుకుంట్ల భానుచంద్రం గౌడ్**
**అరుణోదయ, పవర్ యువజన సంఘం నివాళులు**

భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి): ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేటి యువతకు ఆదర్శం అని మాజీ సర్పంచ్ మునుకుంట్ల భానుచంద్రం గౌడ్ అన్నారు. భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీలోని అరుణోదయ పవర్ యువజన సంఘం అధ్యక్షుడు మీసాల శ్రీనివాస్ కొండమడుగు కృష్ణస్వామి ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలతో ఘన నివాళులర్పించడం జరిగింది. అనంతరం నాయకులు మాట్లాడుతూ భారత సామాజిక చైతన్య విప్లవ నాయకుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని రాజ్యాంగ రూపశిల్పి, నవ భారత నిర్మాత చైతన్య భారత రాజ్యాంగ రచయిత అణగారిన వర్గాలలో రాజకీయ నిత్య సమర శేలి భారతరత్న డాక్టర్.బాబా సాహెబ్ అంబేద్కర్ ,చరిత్ర తత్వశాస్త్రాలు ఆమూలాగ్రం అధ్యయనం చేసి ప్రజల ఆర్తిని అందుకొని అసమానతలు,ఆర్ద్రత, ఆకలి పై అవిశ్రాంత పోరాటం చేసి నవ భారత నిర్మాణానికి పునాదులు వేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మునుకుంట్ల భానుచంద్రం సింగిల్ విండో డైరెక్టర్ సిద్దగోని రాజమల్లేష్ గౌడ్ మాజీ చెన్నకేషవా చైర్మన్ నక్కలా రాజిరెడ్డి బిఅరెస్ పట్టణ ఉపాధ్యక్షుడు కొండమడుగు రోశన్ రామేశ్వరం శివరాజ్ రాజు మహేష్ పుట్టపక రమేష్ గోలనుకొండ శ్రీశైలం పోతగాళ్ల ధనుంజయ బద్దం చెన్నయ్య పవర్ యువజన ప్రధాన కార్యదర్శి కొండమడుగు పాండు కోశాధికారి పెరుమాండ్ల అశోక్ సహాయ కార్యదర్శి కొండమడుగు భాస్కర్ క్రీడల కార్యదర్శి పోతగాళ్ల రవి కొండమడుగు గిరి భాను మరాఠీ లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వం రియల్ ఎస్టేట్ రంగానికి పెద్ద పీట

నాగారం ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి: తెలంగాణ ప్రభుత్వం రియల్ ఎస్టేట్ రంగాన్ని అభివృద్ధి చెందడంలో ప్రభుత్వం కీలకపాత్ర పోషిస్తుందని సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ అని అన్నారు. ఆదివారం నాగారం మండలం ఫణిగిరి గ్రామంలో సూర్యాపేట- జనగామ జాతీయ రహదారి 365 పై బుద్ధ నగర్ లో ఏర్పాటు చేసిన నూతన వెంచర్ను ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ ఫణిగిరి గ్రామంలో అన్ని అంగుళాలతో మౌలిక సదుపాయాలతో ఏర్పాటైన వెంచర్ను ప్రజలు ఆదరించాలని అన్నారు.




సామాన్య ప్రజలకు అందుబాటులో సరసమైన ధరలో ఏర్పాటు చేయడం జరిగిందని వెంచర్ యజమాన్యం గొప్ప తనాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈటూరు ఎంపిటిసి చింతల్ రెడ్డి రాజగోపాల్ రెడ్డి ,వెంచర్ యాజమాన్యం మోడం చంద్రమౌళి, గుండ్ల స్కైలాబ్, పెద్దపల్లి శంకర్, ఇటికాల శివప్రసాద్, గోధుమల్ల సంపత్ కుమార్, గుండు సత్యనారాయణ, పుట్టా బిక్షపతి, రమేష్, బిక్షపతి, జాన్ వెస్లీ, మాణిక్యం, తదితర నాయకులు పాల్గొన్నారు

## తిరుమలగిరిలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

తిరుమలగిరి ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి): తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా వద్ద ఆదివారం నాడు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను వివిధ పార్టీల, కుల సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయన సేవలన కొనియాడారు ఈ కార్యక్రమంలో ఎల్సోజ్ నరేష్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సంకేపల్లి రఘునందన్ రెడ్డి , ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు కందుకూరు అంబేద్కర్, కందుకూరు లక్ష్మయ్య



కందుకూరి బాబు, పత్తేపురం సుధాకర్ బత్తుల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ ఉద్యమ కారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి



సూర్యాపేట ప్రతినిధి ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి): తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో భారత రత్న డాక్టర్ బి,ఆర్.అంబేద్కర్ 133వ,జయంతి సందర్బంగా ఖమ్మం క్రాస్ రోడ్ లో గల అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్బంగా ఉద్యమ కారుల ఐక్య వేదిక రాష్ట్ర మీడియా ఇంచార్జ్ అనంతుల మధు మాట్లాడుతూ ఆరు దశాబ్దాల ఆత్మ గౌరవ పోరాటం,వందలాది మంది తెలంగాణ ఉద్యమకారుల ఆత్మ బలిధానాల తో భారత రత్న, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆధ్వర్యంలో నిర్మితమైన భారత రాజ్యాంగం లోని ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగిందని అన్నారు.అంబేద్కర్ ఆశయాల సాధనకై తెలంగాణ ఉద్యమకారులు ఉద్యమం చేయవలసిన అవసరం ఉందని,అంబేద్కర్ ఈ దేశ ప్రజలకు హక్కుల కల్పించిన హక్కుల సేనాని అని,భారత ఆర్థిక వ్యవస్థ వెన్నుముక గా నిలిచిన గొప్ప ఆర్థిక వేత్త అని కొనియాడారు.పీడిత ప్రజల కోసం అంబేద్కర్ తన జీవితం త్యాగం చేసిన త్యాగధనుల అన్నారు.ఈ కార్యక్రమం లో తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక నాయకులు అనంతుల మధు,భాషపంగు సునీల్,పంతం యాకయ్య,దారావత్ వెంకటేష్ నాయక్,గుండాల సందీప్,కొలికపంగు వాసు,బయ్యా ముక్కటి యాదవ్,సురేష్,గోపినాథ్,శిలోజు గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి



చిట్యాల ఏప్రిల్ 14(ప్రజాజ్యోతి): నల్లగొండ జిల్లా చిట్యాల పట్టణ కేంద్రంలోనీ డా” బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాలులు అర్పించిన బిజెపి జిల్లా అధ్యక్షులు డా” నాగం వర్షిత్ రెడ్డి అనంతరం మాట్లాడుతూ రాజ్యాంగ సృష్టికర్త బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా స్మరించుకోవడం ఎంతో అదృష్టంగా భావించుకోవాలి దేశ భావితరాల కోసం భారతదేశ ప్రజల కోసం ఎంతో కృషి చేసిన గొప్ప మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశాయ సాధన కోసం అయన అడుగుజాడలో నడుచుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో చిట్యాల పట్టణ అధ్యక్షులు కూరెళ్ళ శ్రీను టౌన్ జనరల్ సెక్రెటరీ గంజి గోవర్ధన్ ఈడుగుల మల్లేష్. టౌన్ ఉపాధ్యక్షులు పాల రవి వర్మ. టౌన్ కార్యదర్శి పంగరక శ్రవణ్. టౌన్ యువమోర్చా అధ్యక్షులు నీలం నరేష్ యాదవ్. ఉపాధ్యక్షులు నూకేష్ యాదవ్ దగ్గుల సాయి గణేష్ ఎస్సీ మోర్చా టౌన్ అధ్యక్షులు జోగు శేఖర్ సీనియర్ నాయకులు గోసిక వెంకటేష్ ఎస్ టి మోర్చా టౌన్ అధ్యక్షులు ఉంద్రాతి రాజు బందేల శ్రీకాంత్, ఉదరి గిరి,గురిజ రాజు,బరాల రాంచరణ్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 133 జయంతి

కోదాడ రూరల్ ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి): కోదాడ మండలం అల్వాలపుర గ్రామంలో. నూతన విగ్రహాన్ని ఆవిష్కరించిన టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరావు కొండల్ రెడ్డి దావల్ మద్దెల వీరబాబు ఆర్ఎంపి శ్రీకాంత్ పాలపాటి శేఖర్ మీసాల రాంప్రసాద్ అలవలపురం గ్రామ పెద్దలు పార్టీ నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు



## చిట్యాలలో అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు

**అంబేద్కర్ జయంతి వేడుకలు పాల్గొన్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, వేముల వీరేశం**

నల్లగొండ ఏప్రిల్ 14(ప్రజాజ్యోతి): కోట్ల మంది జీవితాల్లో వెలుగు నింపి అక్షరాన్ని ఆయుధంగా మలిచి జ్ఞానాన్ని ప్రపంచ ఎల్లలు దాటించిన మహెూన్నత మూర్తి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ అని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, వేముల వీరేశం అన్నారు. అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా చిట్యాల పట్టణంలో కనకదుర్గ ఆలయ సెంటర్లో మహనీయుల విగ్రహాల వద్ద డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం మాట్లాడుతూ సమ సమాజ స్థాపన కోసం, సమానత్వం కోసం అంబేద్కర్ కృషి ఎనలేనిది అన్నారు. రాజకీయాలకు దిశా దశ చూపిన వ్యక్తి బాబాసాహెబ్ అంబేద్కర్ అన్నారు ఆయన అడుగుజాడల్లో అందరు పయనించాలన్నారు అంబేద్కర్ రాజ్యాంగం రచించి అందరికీ సమాన హక్కులు కల్పించిన వ్యక్తి అన్నారు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు చదువుల్లో ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించి వారి ఉన్నత చదువులకు బాట లు వేసిన వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు కాంగ్రెస్ ప్రభుత్వం వారి ఆశయ సాధనలో పనిచేస్తుందన్నారు భారత ప్రజలు స్వేచ్ఛతో హక్కులతో జీవిస్తున్నారంటే అది అంబేద్కర్ చేసిన కృషి అన్నారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, మహనీయుల విగ్రహాల వ్యవస్థాపక చైర్మన్ పోకల దేవదాస్, స్థానిక కౌన్సిలర్లు కోనేటి కృష్ణ, రెమడాల లింగస్వామి, జడల పూలమ్మ చిన్న మల్లయ్య యాదవ్ గుడిపాటి లక్ష్మీనరసింహ కాటం వెంకన్న, ఎద్దులపూరి కృష్ణ, ఏర్పుల పరమేష్, బోడ స్వామి, బోడ శ్రీను, సాగర్ల గోవర్ధన్, ఎండి ఇబ్రహీం, కళ్లెం నరసింహ, సల్ల రాజు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## తమకు న్యాయం చేయాలంటూ బేగంపేట బీసీ కాలనీవాసుల వేడుకోలు

**అక్రమ రిజిస్ట్రేషన్ రద్దు చేయాలంటూ డిమాండ్**



రాజాపేట, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి): రాజపేట మండలం బేగంపేట గ్రామ పరిధిలోని బీసీ కాలనీ వాసులు ఆదివారం తమ గోడును వెలిబుచ్చారు. సుమారు 32 సంవత్సరాల క్రితం ఓరుగంటి గాలయ్య అనే వ్యక్తి ప్రభుత్వానికి దానం చేసిన భూమిలో 34 కుటుంబాల వారు ఇల్లు కట్టుకొని నివాసముంటున్నారని, మరో 20 మందిప్లాట్లు ఉన్నాయని చెప్పారు. కాగా జెల్ల శ్రీనివాస్ అనే వ్యక్తి తప్పులు తడకగా ఉన్న ధరణి ద్వారా అట్టి భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకొని ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు ఆరోపించారు. ఇండ్లను తొలగిస్తామని, ఇక్కడి నుంచి వెళ్ళిపోవాలంటూ తమను ఇబ్బందులకు గురి చేస్తున్నట్టు నివాసతులు చెబుతున్నారు. సర్వేనెంబర్ 168లో 38 గుంటల భూమిని పట్టనుండి తొలగించి న్యాయం చేయాలని బెదిరిస్తున్న శ్రీనివాస్ వ్యక్తిపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై లిఖితపూర్వకంగా గతంలో కలెక్టర్ తాసిల్దార్, గ్రామపంచాయతీ కార్యదర్శి, పోలీస్ స్టేషన్ ఇతర అధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. న్యాయం జరిగే వరకూ పోరాటం చేసున్నట్లు హెచ్చరించారు.



## జై భీమ్ యూత్‌కు రూ. 50 వేలు విరాళమిచ్చిన లక్ష్మారెడ్డి

రాజాపేట, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి) :రాజాపేట మండలం పారుపల్లి గ్రామంలో అంబేద్కర్ 134 జయంతి ఉత్సవాలు ఆదివారం జరగగా ఈ కార్యక్రమంలో రాపోలు లక్ష్మారెడ్డి పాల్గొని జై భీమ్ యూత్ కు 50 వేల రూపాయలు విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జై భీమ్ నిర్వాహకులు మాట్లాడుతూ లక్ష్మారెడ్డికి కృతజ్ఞతలు చెప్పారు. జయంతిలో పాలుగోన్న ప్రతి ఒకరికి ధన్యవాదములు తెలిపారు. రాపోల్ లక్ష్మమ రెడ్డి కి జై భీమ్ యూత్ తరుపున హృదయపూర్వక ధన్యవాదములు తెలుపుకున్నారు. ఇలాంటి ఎన్నో సేవ కార్యక్రమలు చేయాలనీ ఆశించారు.



## భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

నాంపల్లి,ఏప్రిల్,14(ప్రజా జ్యోతి):భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు, బలహీన వర్గాల ఆశా జ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు పురస్కరించుకొని నాంపల్లి మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి పలువురు ఘన నివాళులు అర్పించారు. అదేవిధంగా మండలంలో వివిధ గ్రామాలలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి పలువురు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మన దేశానికి చేసిన సేవ ఎనలేని వంటిదని కొనియాడారు. దేశ తలరాతను మార్చే శక్తి ఒక్క ఓటు అనే ఆయుధం ద్వారా ప్రజలకు కల్పించిన మహానుభావుడు అంబేద్కర్, తన చిన్నతనంలో అంటరానితనం పట్ల ఎన్నో అవమానాలను భరించారు. దేశంలోని అంటరానితనము నిర్మూలించాలన్న లక్ష్యంతో ఈనాడు మన దేశానికి భారత రాజ్యాంగాన్ని ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగ రూపొందించిన మహనీయుడు 2 సంవత్సరాల 11 నెలల 18 రోజుల నిర్విరామంగా రచించారు.మహా మేధావి, సంఘసంస్కర్త, రూపశిల్పి, ఆదర్శప్రాయుడు దేశ స్వతంత్ర సమరయోధుడు డాక్టర్ బి.ఆర్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య, జాతీయ యువ కేంద్ర అంబేద్కర్ జాతీయ అధ్యక్షులు గాలేంక గురుపాదం, బిజెపి మండల అధ్యక్షులు దాచేపల్లి నరసింహ, చిరుమామిళ్ల గిరిబాబు,అంకురం యూత్ అధ్యక్షులు గాదేపాక రవీందర్, బీజేవైఎం మండల అధ్యక్షుడు నాంపల్లి సతీష్, గాదెపాక రాజు, పన్నాల మల్లయ్య, మాజీ సర్పంచులు, బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా గొంతుక జాహాంగిర్‌ను ఎంపీగా గెలిపించండి



నాంపల్లి,ఏప్రిల్,14(ప్రజా జ్యోతి):ప్రశ్నించే ప్రజాగొంతుక భువనగిరి పార్లమెంటు సిపిఎం అభ్యర్థి ఎండి జహంగీర్ ను గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి కోరారు. ఆదివారం నాంపల్లి, మర్రిగూడ మండలాల విస్తృతస్థాయి సమావేశం సిపిఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి హాజరై భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంత్ ఉత్సవాల సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి అయన మాట్లాడుతూ ఎండి జహంగీర్ గత 35 సంవత్సరాలుగా కమ్యూనిస్టు పార్టీలో పని చేస్తూ ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతూ త్రాగునీరు సాగునీరు మూసి నదిని ప్రక్షాళన చేయాలని అనేక ఉద్యమాలు పాదయాత్రలు నిర్వహించిన ప్రజానాయకుడు జహంగీర్ అన్నారు. నీతి నిజాయితీతో కూడిన రాజకీయాలు చేస్తూ ప్రజా పోరాటాలే తన దినచర్యగా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటున్న వ్యక్తి జహంగీర్ అన్నారు. భువనగిరి గడ్డ కమ్యూనిస్టుల అడ్డా అని కమ్యూనిస్టులు నడయాడిన ఈ గడ్డలో వారి వారసత్వాన్ని పునికి పుచ్చుకొని ప్రజా నాయకునిగా ప్రజల మన్ననలు పొందిన గొప్ప వ్యక్తి జహంగీర్ అన్నారు. సిపిఎం పార్టీ పోరాటాల ఫలితంగా పేదలకు భూములు ఇండ్ల స్థలాలు సాధించి పెట్టారన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున, మర్రిగూడ మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య, నాంపల్లి మండల కమిటీ సభ్యులు వాసిపాక ముత్తిలింగం, కొమ్ము లక్ష్మయ్య, నాగభూషణ్, పల్లేటి వెంకటయ్య, ముఖేష్, వెంకటయ్య, సైదమ్మ , మర్రిగూడ మండల కమిటీ సభ్యులు నీలకంఠం రాములు, కొట్టం యాదయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

చింతలపాలెం ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి) :- భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133 వ జయంతి వేడుకలు మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. చింతలపాలెం మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం వృద్దులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై సైదిరెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, రాజ్యాంగం కల్పించిన హక్కులను అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ రాణించాలని యువతను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ జగదీష్, మండల అధికారులు, నాయకులు, అంబేద్కర్ యువజన కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





## అంబేద్కర్ ఆశయాల కోసం పనిచేస్తున్న మోదీ : అశోక్ గౌడ్

రాజాపేట, ఏప్రిల్ 14.(ప్రజా జ్యోతి)అంబేద్కర్ ఆశయ సాధన కోసం పనిచేస్తున్న మోడీ దేశ ప్రజలకే ఆదర్శంగా నిలిచారని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరి అశోక్ గౌడ్ అన్నారు. ఆదివారం రాజపేట లో బిజెపి పార్టీ కార్యాలయం ఆవరణలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. రాజపేట మండల పార్టీ అధ్యక్షులు దాచేపల్లి రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరు అశోక్ గౌడ్, జిల్లా మహిళా పార్టీ అధ్యక్షురాలు కస్తూరి మాధురి చంద్ర, మాజీ మండల శాఖ అధ్యక్షులు కాయితి బాల్ రెడ్డి, ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి భూక్య శ్రీనివాస్ నాయక్, మండల శాఖ ప్రధాన కార్యదర్శిలు గవ్వల సిద్దేశ్వర్, గుజ్జ రామచంద్రం, కోయ ఉపేందర్, దాచేపల్లి శ్రీనివాసులు, బిరు సురేష్,, శేఖర్ రెడ్డి, భగవంతు రెడ్డి, కానుగంటి శ్రీనివాస్ రెడ్డి తదితరులున్నారు.

## రైతులు చలివేంద్రము సద్వినియోగం చేసుకోవాలి



నాంపల్లి,ఏప్రిల్,14(ప్రజా జ్యోతి):మండల కేంద్రం లోని వ్యవసాయ మార్కెట్ నందు ఐకెపి సెంటర్ ద్వారా ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఏరెడ్ల రఘుపతి రెడ్డి చలివేంద్ర కేంద్రం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమాన్ని జి ఇందిర స్త్రీనిధి తెలంగాణ రాష్ట్రం అధ్యక్షురాలు ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ రైతులకు దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం రైతులకు ఉపయోగపడుతుందని అన్నారు. అవకాశాన్ని రైతులు సద్వినియోపరుచుకోవాలని అన్నారు .ఈ కార్యక్రమంలో కమిటీ మెంబర్లు బిరుదొజు యాదమ్మ, మేకల భవాని, పరాన, చంద్రకళ వివిధ గ్రామాల నుంచి రైతులు దోటి పరమేష్, రమేష్, రాములు, కొండయ్య, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సీనియర్ పార్టీ సీనియర్ నాయకుడు సురేందర్ రెడ్డి మృతి

**నేడు మండలానికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, మాజీ సిఎల్పీ నేత కుందూరు జానారెడ్డి, రాక**



నిడమనూరు,ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి): కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి ప్రధాన అనుచరుడు మేరెడ్డి సురేందర్ రెడ్డి (80)హైదరాబాద్ లో అనారోగ్యంతో శనివారం మృతి చెందాడు. నిడమనూరు మండలంలోని మారుపాకకు చెందిన సురేందర్ రెడ్డి భార్య గతేడాది మృతిచెందింది. ఆయనకు ముగ్గురు కుమారులు ఉన్నారు. ఆయన రెండు పర్యాయాలుగా మారుపాక గ్రామ సర్పంచ్ గా, ఒక సారి ఎంపీటీసీగా, ఒకసారి ఊట్కూర్ సింగిల్ విండో చైర్మన్ గా వ్యవహరించారు. విదేశాల్లో ఉన్న ఇద్దరు కుమారులు రాగానే సోమవారం ఆయన స్వగ్రామమైన నిడమనూరు మండలం మారుపాక గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు ఆయన పెద్ద కుమారుడు మాజీ ఎంపీటీసీ మేరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. మృతుడు మేరెడ్డి సురేందర్ రెడ్డి మృతికి మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి, ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి, యడవెల్లి రంగశాయిరెడ్డి, మేరెడ్డి వెంకట్రాహుల్, జెడ్పీటీసీ న ం ది క ొ ం డ ్ రా మే ం శ్వ రి మ ట్టా రె డ్డి , కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అంకతి సత్యం, కొండా శ్రీనివాస్ రెడ్డి, నర్సింగ్ విజయ్, ఎంపీటీసీ సురుగురు చంద్రశేఖర్, చిత్రం ప్రసాద్ తదితరులు తీవ్ర సంతాపం తెలిపారు.

**నేడు మండలానికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి రాక**

నిడమనూరు మండలం మారుపాక గ్రామానికి చెందిన మేరెడ్డి సురేందర్ రెడ్డి మృతి చెందిన విషయం తెలుసుకొని హైదరాబాద్ నుంచి నిడమనూరు మండలం మారుపాక గ్రామానికి వెళ్ళి మేరెడ్డి సురేందర్ రెడ్డి అంత్యక్రియలల్లో తెలంగాణ రాష్ట్రరోడ్డుభవనాల, సినీమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, మాజీ సిఎల్పీ నేత కుందూరు జానారెడ్డి , నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి, నల్లగొండ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి లు రానున్నట్లు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అంకతి సత్యం తెలిపారు.

